
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
సోమవారం, 21 జులై 2025




బోనాలు సెలవు.. నేటి ప్రజావాణి రద్దు



ఖమ్మం కలెక్టరేట్, జూలై 20 (ఆంధ్రజ్యోతి) : బోనాలు పండుగ సందర్భంగా ప్రభుత్వం సోమవారం ప్రభుత్వం సెలవు ప్రకటించిన నేపథ్యంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఈ మేరకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, అర్జీలు అందజేసేందుకు ప్రజలు ఎవ్వరు కలెక్టరేట్‌కు రావొద్దని ఆయన సూచించారు.

విభజన సమస్యలు

చర్చకొచ్చేనా?



నేటి నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు

ఖమ్మం, జూలై 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రాష్ట్రంలో ఏ జిల్లాకు లేని విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఇద్దరు లోక్‌సభ సభ్యులు, ముగ్గురు రాజ్యసభ సభ్యులు మొత్తం ఐదుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నా.. ఉమ్మడి జిల్లాకు చెందిన జాతీయస్థాయి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. సోమవారం నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో వారు సమస్యలను ప్రస్తావించాలని జిల్లా ప్రజానీకం కోరుకుంటోంది. అటు విభజన చట్టం సమస్యలతో పాటు సుదీర్ఘకాలంగా అనేక జాతీయ ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వంలోని ఆయాశాఖలకు సంబంధించిన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి.


ఉమ్మడి జిల్లా నుంచి ఐదుగురు ఎంపీలు

జిల్లానుంచి ఖమ్మం ఎంపీగా రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీగా పోరిక బలరాంనాయక్ కాంగ్రెస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభ సభ్యురాలిగా కాంగ్రెస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి రాజ్యసభ సభ్యులుగా జిల్లాకు చెందిన వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో బీఆర్ఎస్ రాజ్యసభ పక్ష ఉపనేతగా ఉన్నారు. జిల్లాకు చెందిన ఎంపీలు, రాజ్యసభ సభ్యులు అందరు సీనియర్లే, జాతీయ, రాష్ట్ర సమస్యలపైనా సమావేశాల్లో ప్రతిసారి గళం విప్పుతున్నారు అయితే రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి అంశాలపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. ఉమ్మడిజిల్లా సమస్యల విషయంలో అటు లోక్‌సభ, ఇటు రాజ్యసభలో పెద్దగా ప్రస్తావన చేయడంలేదన్న విమర్శ వినిపిస్తోంది.

బయ్యారం ఉక్కు పరిశ్రమపై ఆశల్లోనే ప్రజలు

ఐదు పంచాయతీలతో పాటు పలు పెండింగ్ అంశాలు

బయ్యారం ఉక్కుపరిశ్రమ..



ప్రధానంగా రాష్ట్ర విభజన సమయంలో బయ్యారం ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దకాలం గడిచినా కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కుపరిశ్రమ ఏర్పాటుపై ఎలాంటి ప్రస్తావన చేయడంలేదు. 2014లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం వచ్చి పరిశీలించి వెళ్లింది. దీనికి అప్పట్లో జిల్లా అధికారులు పూర్తిస్థాయి నివేదికలు కూడా అందించారు. అప్పటి నుంచి బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రతిసారి కేంద్ర బడ్జెట్‌లో ఊరిస్తూనే ఉంది. ఈసారి పార్లమెంట్ సమావేశాల్లో సభ్యులు ప్రస్తావిస్తే చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది.

ఐదు పంచాయతీల సమస్య..

రాష్ట్ర విభజన తరుణంలో పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలాన్ని ఆనుకుని ఐదు గ్రామపంచాయతీలు ఏపీలోకి వెళ్లాయి. యటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు, పురుషోత్తపట్నం, గుండాల ఐదు పనంచాయతీలో ఏపీలోని అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పరిధిలో ఉన్నాయి. భద్రాచలం పట్టణం అనుకని ఉన్న ఈపంచాయతీలు ఏపీలో ఉన్నందున భద్రాచలం అభివృద్ధి కుంటుపడుతోంది. చెత్తవేయడానికి కూడా స్థలంలేని పరిస్థితి. చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా స్థలం లేదు. భద్రాచలంనుంచి పర్ణశాల వెళ్లాలంటే మధ్యలో 9కిలోమీటర్ల ఏపీ పరిధిలోని రహదారి దాటి మళ్లీ తెలంగాణకు వెళ్లాలి. శాంతిభద్రతల పరంగా, భౌగోళికంగా, విద్యా, వైద్య, రవాణాపరంగా ఈ ఐదుపంచాయతీల ప్రజలు అనేక (మిగతా 6వ పేజీలో)

అంతా అతిథులే!

గెస్ట్ లెక్చరర్లతోనే ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కళాశాల నిర్వహణ



- 25మంది రెగ్యులర్ అధ్యాపకులకు ఉన్నది ఒక్కరే
- ఆ ఒక్కరూ డీఈవోగా డిప్యూటేషన్
- ఈ నెలాఖరుకు ఆయన ఉద్యోగ విరమణ
- సీఈవోగా గుర్తింపు పొందినా ఫలితం శూన్యం
- రూ.10.50కోట్లతో అభివృద్ధి పనులు మంజూరు

వివరాలు 6వ పేజీలో..

- ఖమ్మం ఖానాపురంహవేలి, ఆంధ్రజ్యోతి

ఉపాధ్యాయులకు శిక్షణనందించే.. శిక్షణా సంస్థకు అధ్యాపకుల కొరత ఏర్పడింది. ఖమ్మం డైట్ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యాయులకు శిక్షణనందిస్తుంటారు. ఇక్కడ మొత్తం 25మంది రెగ్యులర్ అధ్యాపకులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఆ ఒక్కరు.. కె. సత్యనారాయణ కూడా జిల్లా విద్యాశాఖ అధికారిగా డిప్యూటేషన్‌లో ఉండటం గమనార్హం. ఇక ఆయన ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ కూడా చేయనున్నారు. దీంతో డైట్ కళాశాల పరిస్థితేంటా అన్న చర్చ జరుగుతోంది. అయితే ప్రస్తుతం ఎనిమిది మంది అతిథి అధ్యాపకులతో శిక్షణను అందిస్తున్నారు. నాన్ టీచింగ్ రెగ్యులర్ సిబ్బంది 8 మంది ఉండగా.. భవనాల మరమ్మతులకు, నూతన భవనాలకు రూ.10.50కోట్లతో మంజూరైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పనులు పూర్తయి నూతన అధ్యాపకులను నియమిస్తే తప్ప డైట్ కళాశాలకు పూర్వవైభవం రాదని పలువురు ఉపాధ్యాయ శిక్షణకు హాజరైన వారు వాపోతున్నారు.

నేడు ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

ఖమ్మం కలెక్టరేట్, జూలై 20 (ఆంధ్రజ్యోతి) : ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సోమవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 7.30కి హైదరాబాద్‌లో ప్రజాభవన్ నుంచి బయల్దేరి 11గంటలకు చింతకాని మండలం గంధసిరి చేరకుని అక్కడ అధికారులు, అనధికారులతో సమావేశం అనంతరం 11.30గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు చింతకానికి చేరుకుని దళితబంధు యూనిట్ల లబ్ధిదారులతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 1గంటకు ముష్టికుంట చేరుకుని మధ్యాహ్నం భోజనం అనంతరం చిరునోముల చేరుకుని 3.30గంటలకు సీసీరోడ్లు, అంతర్గత రోడ్లను ప్రారంభిస్తారు. 3.45 గంటలకు బోనకల్ మండలంలో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 5.45కి రావినూతల ఎస్సీ కాలనీలో సీసీరోడ్లను ప్రారంభిస్తారు. రాత్రికి మధిరలో బస చేసి మంగళవారం ఉదయం హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు.

నేడు, రేపు మంత్రి తుమ్మల పర్యటన ఇలా..

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమ, మంగళవారాల్లో ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 11.30కి ఖమ్మం చేరుకోనున్న ఆయన గ్రెయిన్ మార్కెట్‌లో ఆధునిక మార్కెట్‌ను సందర్శిస్తారు. ఇక మంగళవారం ఉదయం 10గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్‌సైన్స్ యూనివర్శిటీని సందర్శించి అక్కడి సమీక్షలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3గంటలకు తిరిగి ఖమ్మం వచ్చి రఘునాధపాలెం మండలం పరికలబోడు తండాలో చింతగుర్తి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. 4గంటలకు క్యాంపు కార్యాలయంలో మైనార్టీలతో సమావేశంలో పాల్గొంటారు.

రేపు కొత్తగూడేనికి

వీసీ యోగితారాణా

- ఉన్నత విద్యామండలి కమిషనర్ దేవసేన కూడా..
- మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ సందర్శన
- భవన నిర్మాణాలు, ల్యాబ్‌లు, హాస్టల్స్‌కు రూ. 500కోట్లు
- సమీక్షలో పాల్గొననున్న మంత్రి తుమ్మల



కొత్తగూడెం ఎడ్యూకేషన్ జూలై 20 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడెంలోని మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ యూనివర్శిటీకి మొదటిసారిగా ఇన్‌చార్జ్ వీసీ, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితారాణా, ఉన్నత విద్యామండలి కమిషనర్ దేవసేన మంగళవారం రానున్నారు. ఇన్‌చార్జ్ వైస్ చాన్సులర్‌గా నియమితులైన యోగితారాణా వర్సిటీ స్థితి గతులను అధ్యయనం చేసేందుకు వస్తుండగా.. ఆమెతో పాటు దేవసేన కూడా వస్తున్నారు. కళాశాల భవన నిర్మాణాలు, ప్రయోగశాలలు, హాస్టల్ భవనాలు, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలపై వారు చర్చించే అవకాశాలున్నాయి. వీటి కోసం దాదాపు రూ.500కోట్లు అవసరం ఉండగా.. ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలలలో భూమి సర్వే, ఎంత భూమి అన్యాక్రాంతమైందనే దానిపై సర్వే నిర్వహించాల్సి ఉంది. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రస్తుతం రెగ్యులర్ స్టాఫ్ 15మంది ఉండగా వారిలో ముగ్గురు కాకతీయ యూనివర్సిటీకి డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఎర్త్‌సైన్స్ వర్సిటీకి 30కి పైగా అధ్యాపకులు అవసరం ఉంటుంది. ఈ ఏడాది కనీసం పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా మంగళవారం 10గంటలకు యూనివర్సిటీకి చేరుకుని సమీక్షలో పాల్గొంటారు.

ఎన్నెస్పీ రెండోజోన్‌కు..

నీటి విడుదల పెంపు

- జిల్లాలో ముమ్మరంగా వరినాట్లు
- పెరిగిన పగటి ఉష్ణోగ్రతలతో పెరిగిన సాగు నీటి డిమాండ్



సాగర్ ఎడమకాల్వలో నీటి ప్రవాహం

కూసుమంచి, జూలై 20 (ఆంధ్రజ్యోతి) : పాలేరు జలాశయం నుంచి రెండో జోన్ ఆయకట్టుకు అధికారులు నీటివిడుదల పెంచారు. సాగర్ ఆయకట్టులో వానాకాలం సాగుకు ఈనెల 14తేదీన నీరు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి కేవలం 400 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తూ వచ్చారు. అయితే ఆయకట్టు కింద రైతులు నార్లు పోసుకుని నాటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలోనూ మరికొందరు డ్రమ్‌సీడర్‌తో విత్తనాలు చల్లుకున్నారు. మరికొందరు రైతులు నాట్లుకూడా వేసుకున్నారు. వీరంతా బోర్లు, బావులు, నీటి ఆధారంగా సాగు చేస్తున్నారు. అయితే పగటిపూట ఎండతీవ్రత పెరగడంతో పంటలను రక్షించుకునేందుకు నీటి డిమాండ్ రోజురోజుకూ పెరిగింది. రైతుల విజ్ఞప్తుల మేరకు ఆదివారం ఉదయం7 గంటల నుంచి నీటివిడుదల పెంచి 710 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. మరో వారం తర్వాత మరికొంత పెంచే అవకాశం ఉంది. అదేవిధంగా పాతకాల్వకు 230 క్యూసెక్కులు, భక్తరామదాసు ప్రాజెక్టుకు 275 క్యూసెక్కులు, మిషన్ భగీరథ ప్రాజెక్టుకు 135 క్యూసెక్కులు, విడుదల చేస్తున్నారు. పాలేరు జలాశయంలో నీటి మట్టం తగ్గింది. గరిష్ఠనీటి మట్టం 23 అడుగులు కాగా.. ప్రస్తుతం 15.5 అడుగుల మేర నీరు నిల్వ ఉంది.

ఎడమకాల్వకు నీరు విడుదల

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనుంచి కృష్ణానది వరద కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నెస్పీ అధికారులు ఎడమకాలువకు నీరు విడుదల చేశారు. సాగర్ జలాశయం నీటిమట్టం 565 అడుగులకు చేరుకోవడంతో వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. క్రమేణా 2వేల క్యూసెక్కులకు పెంచుతూ నీటివిడుదల కొనసాగించనున్నారు. ఆయకట్టులో ముమ్మరంగా నాట్లు వేస్తుండటంతో సాగర్ జలాలకోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఇటు పాలేరు జలాశయంలో మళ్లీ నీటినిల్వలు (15.5అడుగులకు)తగ్గుముఖం పట్టడం, మొదటి, రెండోజోన్‌లోనూ నీటిఆవశ్యకత పెరగడంతో వ్యవసాయశాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటివిడుదలకు ఆదేశించారు. తాగు, సాగునీటి అవసరాలకు నీటిని వినియోగించుకోనున్నారు.

సాగర్ ఎడమకాల్వను పరిశీలించిన ఎస్ఈ



సాగర్ ఎడమకాల్వను ఐబీ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. పాలేరు జలాశయం వద్ద యూటీపనులు 90శాతం పూర్తికావచ్చాయి. అదేవిధంగా ఎడమకాల్వకు నీటివిడుదల పెంచిన నేపథ్యంలో యూటీ ప్రాంతంలో కట్టను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ కాల్వకు మరింత నీరు పెంచినప్పటికీ ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఎడమకాల్వకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా, అవసరాలను బట్టి నీటివిడుదల పెంచుతామన్నారు.

● **సమాచారం**

శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం: 885 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం: 882.5 అడుగులు
ప్రస్తుత నీటినిల్వ : 215.807 టీఎంసీలు
శ్రీశైలానికి ఇన్‌ఫ్లో : 1,51,007
సాగర్‌కు చేరుతున్న నీరు : 67,525 క్యూసెక్కులు
గరిష్ఠ నీటి మట్టం : 590 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం : 565.5 అడుగులు
నీటినిల్వ : 245.821 టీఎంసీలు
ఎడమకాల్వకు నీటివిడుదల : 2వేల క్యూసెక్కులు
రెండోజోన్‌కు విడుదలైంది : 710 క్యూసెక్కులు
పాలేరు గరిష్ఠ నీటి మట్టం : 23 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం : 15.50 అడుగులు
పాలేరు చేరుతున్న నీరు : నిల్



ఆక్రమణలు, అధికారులపై దాడులను

సహించం

- అటవీ భూములపై కొందరు రాజకీయం చేస్తున్నారు
- ప్రజలను ముందుకు పెడుతున్నారు
- డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్ సింగ్
- అటవీశాఖ సిబ్బందిపై దాడుల చిత్రాలు విడుదల

7

కమ్యూనిజం అజరామరం

- సీపీఐ జాతీయ సభ్యుడు బాగం హేమంతరావు
- మధిరలో ముగిసిన జిల్లా మహాసభలు



ముగింపు సభలో మాట్లాడుతున్న బాగం హేమంతరావు

మధిర, జూలై20(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఆర్థిక అసమానతలు ఉన్నంత వరకు కమ్యూనిస్టుల పోరాటం కొనసాగుతుందని, కమ్యూనిజం వద్దనుకుంటే ఆగేది కాదని కమ్యూనిజం అజేయం.. అజరామరం అని సీపీ ఐ జాతీయ సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. మధిరలో రెండ్రోజులుగా జరుగుతున్న సీపీఐ ఖమ్మం జిల్లా 23వ మహసభలు ఆదివారం ముగిశాయి. ఆదివారం జరిగిన ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు సానుకూల పవనాలు వీస్తున్నాయని శ్రీలంకలో గత ఎన్నికల్లో 0.5 శాతం ఓట్లు సాధించిన కమ్యూనిస్టు పార్టీ నేడు అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ నిరంకుశ విధానాలతో పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత అంటూ అమాయకులైన ఆదివాసీలను హతమారుస్తున్నారని విమర్శించారు. రెండో రోజు మహసభలో పలు తీర్మానాలనను ప్రవేశపెట్టి వాటిపై విస్తృతంగా చర్చించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, దండి సురేష్, రామ్మూర్తి, మౌలాన, ఏపూరి లతాదేవి, మందడపు రాణి, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్



కార్యదర్శి సురేష్




జితేందర్ రెడ్డి

సీపీఐ జిల్లా నూతన కార్యదర్శిగా దండి సురేష్, సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మధిరలో జరిగిన సీపీఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభ ముగింపు భేటీలో వీరితో పాటు 29 మందిని జిల్లా కార్యవర్గ సభ్యులును, మరో 91 మందిని కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన కార్యదర్శిగా ఎన్నికైన సురేష్ సంప్రదాయ కమ్యునిస్టు కుటుంబంలో జన్మించిన విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్‌లో పనిచేయగా, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పని చేశారు ప్రస్తుతం సీపీఐ పార్టీ జిల్లా సహయ కార్యదర్శిగా పని చేస్తున్నారు. సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జితేందర్‌రెడ్డిది చింతకాని మండలం నాగిలిగొండ స్వ గ్రామం. ఆయన విద్యార్థి, యువజన సంఘాలతో పాటు సుదీర్ఘకాలం రైతు సంఘంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్నికైన వారిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యు డు బాగం హేమంతరావు, రాష్ట్ర నాయకుడు మౌలానా అభినందించారు.

భాషకు బాసటగా

నిలిచేవారేరీ?



అమ్మ భాషకు దూరమవుతున్న ఆదివాసీలు

7

కోయ నిఘంటువు ప్రచురణ ఇంకెప్పుడో!

నేడు కోయభాష దినోత్సవం

సాంకేతిక పరిజ్ఞానాన్ని

పెంచుకోవాలి

- ఉమ్మడి జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి

7

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు
ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు ఎంపిక



పోటీలకు ఎంపికైన ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూలై20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సబ్ జూనియర్స్ బాలురు, బాలికల జట్ల ఎంపికలు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వహించి, ప్రదర్శన కనబరిచిన క్రీడాకారుల పేర్లను చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ ఆదివారం ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, క్రీడా పోటీలలో రాణించాలని, ప్రతి ఒక్కరిలో అంతర్‌లీనంగా ఏదో ఒక ప్రతిభ దాగి ఉందన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25, 26, 26వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలకు పదిహేను విభాగాలలో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. అందులో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా, ఉపాధ్యక్షుడు ఎండీ షమీఉద్దీన్, ప్రధాన కార్యదర్శి వై.శివసుబ్రహ్మణ్యం, కోచ్.జి.ఈశ్వర్, సహాయ కోచ్ బాణోత్ సాగర్ తదితరులున్నారు.

బాలుర విభాగంలో ...

ఆర్.గణేష్, ఆర్.ఉదయ్, ఎస్కె.అసిమ్అలీ, జశ్విత్, వి.సాయికిరణ్, కె.అరుణ్‌కృష్ణ, డి.హేమంత్, కె.మధు, కె.సోహిత్, చంద్ర తొమ్మిది మంది ఉన్నారు.

బాలికల విభాగంలో ....

ఎ.ప్రవళిక, ఎం.హానిత్య, శ్రీలోక్షిత, కె.శరణ్య, డి.సుప్రియ, కె.అమృతవర్షిణి, బి.కీర్తన ఏడుగురు ఉన్నారు.

24న కిన్నెరసానిలో భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

చుంచుపల్లి, జూలై20(ఆంధ్రజ్యోతి): కిన్నెరసానిలో ఈ నెల 24న జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహిందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్ ఈ ఎంపికల అండర్-8, 10,12, 14,16,18,20 సంవత్సరాల లోపు పురుషులు, స్త్రీలకు పోటీలు ఉంటాయన్నారు. 60,100, 400 మీటర్ల పరుగు పందెం, స్టాండింగ్ బ్రాడ్ జంప్, లాంగ్ జంప్, జావెలిన్, అంశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామని తెలిపారు. కావున జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు అథ్లెటిక్ కోచ్ వి.నాగేందర్-8328616737 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బ్యాడ్మింటన్ పోటీలలో 'ప్రశంస' ప్రతిభ



ఖమ్మం స్పోర్ట్స్, జూలై 20(ఆంధ్రజ్యోతి) నిర్మల్‌లో ఆదివారం జరిగిన 11వ రాష్ట్రస్థాయి అండర్ -19 బ్యాడ్మింటన్ పోటీలలో నగరానికి చెందిన బోనం ప్రశంస సత్తా చాటి ప్రథమ బహుమతి సాధించింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఆమె ఇటీవల కొంత కాలంగా జరిగిన పలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపుతూ వరల్డ్ జూనియర్ విభాగంలో 26వ, సీనియర్ విభాగంలో 309వ ర్యాంకర్‌గా కొనసాగుతుంది. అంతే కాకుండా ఈనెలలో టర్కీ దేశంలోని ఇస్తాంబుల్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలలో సైతం పాల్గొంటుంది. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ప్రశంసను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు కర్నాటి వీరభద్రం, వింజనంపాటి చంద్రశేఖర్ తదితరులు అభినందించారు. అంతర్జాతీయ పోటీలలో రాణించి ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

అంతా అతిథులే!

- గెస్ట్ లెక్చరర్లతోనే డైట్ కళాశాల నిర్వహణ
- 25మంది రెగ్యులర్ అధ్యాపకులకు ఉన్నది ఒక్కరే
- ఆ ఒక్కరూ డీఈవోగా డిప్యూటేషన్
- ఈ నెలాఖరుకు ఆయన ఉద్యోగ విరమణ
- సీఈవోగా గుర్తింపు పొందినా ఫలితం శూన్యం
- రూ.10.50కోట్లతో అభివృద్ధి పనులు మంజూరు



ఖమ్మం ఖానాపురంహవేలి, జూలై 20 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మం జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) ప్రారంభంలో 1990కి ముందు టీచర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ (టీటీసీ) కాలేజీగా పనిచేసేది. అప్పట్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువు చెప్పేందుకు ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఉండేది. దాంతో పాటు టీటీసీ కోర్సు నిర్వహించేవారు. 1989లో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతీ జిల్లాలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలను (డైట్) ఏర్పాటు చేసింది. టీటీసీ కాలేజ్‌ను డైట్‌గా అప్‌గ్రేడ్ చేసి, ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యా అవసరాలకు సహకరించేలా విస్తరించారు. అప్పటి నుంచి ఖమ్మం డైట్ పలు విభాగాలతో, సుమారు 25 మంది అధ్యాపకులతో, ప్రిన్సిపాల్, సీనియర్ లెక్చరర్స్, లెక్చరర్లతో కలిసి పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యా అవసరాలను తీర్చేందుకు సమర్థవంతంగా పనిచేసింది. టీటీసీ కోర్సును, తదుపరి జరిగిన మార్పుల్లో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ (డీఎడ్) కోర్సుగా, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఎడ్) కోర్సుగా అభివృద్ధి చేశారు. ఇది ప్రస్తుతం 100సీట్ల సామర్థ్యంతో కొనసాగుతోంది. 50తెలుగు మీడియం, 50 ఇంగ్లీష్ మీడియం. విద్యార్థులు డైట్ సెట్ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయ శిక్షణను అందించడం డైట్ ఖమ్మం ముఖ్య లక్ష్యంగా కొనసాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో పనిచేస్తున్న ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరికీ వివిధ సబ్జెక్టులలో వృత్తి అంతర శిక్షణను ఇచ్చి విద్యా రంగ పటిష్ఠతలో కీలక పాత్ర పోషిస్తారు. ప్రస్తుతం ఒక్కరు పర్మినెంట్ అధ్యాపకుడు మాత్రమే ఉండగా.. ఆయన కూడా ఖమ్మం డీఈవో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 8మంది అతిథి అధ్యాపకులే ఉపాధ్యాయులకు శిక్షణనిస్తున్నారు.

అన్ని ఆటుపోట్లను అధిగమించి, డైట్ కళాశాల తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఇటీవల, ఈ సంస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తమ విద్యా సంస్థల్లో ఒకటిగా గుర్తించాయి. డైట్ ఖమ్మాన్ని కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)గా ప్రకటించి, రూ.10.50 కోట్ల నిధులను మంజూరు చేశాయి. ఈ నిధులతో కొత్త భవనాలు నిర్మించడం, మరిన్ని కోర్సులు ప్రారంభించనున్నారు. ఇకముందు కూడా ప్రభుత్వం కల్పించే వనరులను సమర్థవంతంగా ఉపయోగించి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ప్రాథమిక ఉన్నత పాఠశాలల పురోభివృద్ధిలో, ఉత్తమ ఉపాధ్యాయులను తయారుచేసి అందించడంలో జిల్లా విద్య శిక్షణ సంస్థ ముందుంటుందని ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ తెలిపారు. డిజిటల్ సదుపాయాలతో ల్యాబ్‌లు, సెమినార్ హాళ్లు ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ టీచర్లకు అన్ని రకాలుగా శిక్షణ కల్పించేలా ప్రత్యేక సదుపాయాలున్నాయి. ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం డైట్‌లో డీఈడీ కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా.. ఇకపై సీవోఈతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సు కూడా రానున్నది. దీని ఆధారంగా అంగన్‌వాడీ పిల్లలకు, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సిద్ధమవుతారు. నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సులు కూడా అందుబాటులోకి రానున్నాయి. వీటితోపాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శిక్షణ కోసం కూడా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నారు. ఈ శిక్షణలకు రెగ్యులర్ అధ్యాపకులు ఉండాలల్సిన అవసరం ఎంతైనా ఉంది. రెగ్యులర్ అధ్యాపకులు లేరనే కారణంగా కొందరు డైట్‌లో శిక్షణకు రావటంలేదని తెలుస్తోంది.

రెగ్యులర్ అధ్యాపకులు లేక ఇబ్బందులు....

డైట్ కళాశాలలో మొత్తం 25మంది రెగ్యులర్ అధ్యాపకులు, ఒక ప్రిన్సిపాల్ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒకే ఒక్క ప్రిన్సిపాల్ పోస్టు మాత్రమే రెగ్యులర్‌గా ఉంది. మిగిలిన అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటంతో ఏటా జూన్ 12 నుంచి ఏప్రిల్ వరకు 10నెలల మాత్రమే అతిథి అధ్యాపకులను నియమించి శిక్షణ అందిస్తున్నారు. 25మంది అధ్యాపకుల పని కేవలం 8 మంది గెస్ట్ లెక్చరర్లతో చేయిస్తూ సక్రమంగా శిక్షణ అందించకుండా అధ్యాపకులు లేరనే కారణంతో శిక్షణను మమ అనిపిస్తున్నారనే వాదనలు వినపడుతున్నాయి. రెగ్యులర్ అధ్యాపకులు లేని కారణంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయాల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ సత్యనారాయణ జూలై 30న ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో డైట్ కళాశాలకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌ను నియమిస్తారా లేక రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమిస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

రూ.10.50కోట్లతో అభివృద్ధి పనులు

కళాశాలకు రూ.10.50కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆడిటోరియం తోపాటు డిజిటల్ సదుపాయాలతో సెమినార్ హాళ్లు, లెక్చర్ హాళ్లు, సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, మ్యాథ్స్, ఇంగ్లీష్, తెలుగు ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, సోలార్ ప్యానెల్స్, కళాశాల మేజర్, మైనర్ రిపేర్లు నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపాల్‌కు, సిబ్బందికి క్వార్టర్స్, కళాశాలకు రక్షణగా చుట్టూ 10 అడుగుల ఎత్తుతో ప్రహరీ నిర్మాణం జరుతుంది. ఇంటర్నల్ రోడ్లు, బాలబాలికలకు వేర్వరు వసతి గృహాలు నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించారు.

మరింత మందికి శిక్షణకు అవకాశం

● సామినేని సత్యనారాయణ, డైట్ ప్రిన్సిపాల్, ఖమ్మం



రానున్న రోజుల్లో డైట్ కళాశాలలో అభివృద్ధి పనులు పూర్తైతే మరింత మందికి శిక్షణ అందించేందుకు అవకాశం ఉంది. కళాశాలలో ఉపాధ్యాయులకు అన్ని రకాల శిక్షణ ఇస్తున్నాం. సీవోఈగా ఎంపికైన ఈ కళాశాలను రాష్ట్రంలో ఆదర్శ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతాం. ఉపాధ్యాయులకు తొలిమెట్టు, ఉన్నతి, ప్రధానోపాధ్యాయులకు లీడర్‌షిప్ అంశాలపై శిక్షణ కల్పిస్తున్నాం. వీటితోపాటు నూతన కోర్సులు, మరిన్ని సౌకర్యాలు సమకూరనున్నాయి.

29న విశాఖలో రామయ్య కల్యాణం.. వివాదం!

- ఆలయ ఆస్థాన పండితులు వస్తారంటూ ప్రచారం
- అభ్యంతరం తెలిపిన భద్రాద్రి దేవస్థానం అధికారులు



మాట్లాడుతున్న ఏఈవోలు

భద్రాచలం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని విశాఖపట్నంలో ఈ నెల 29న ఆర్కేబీచ్ రోడ్‌లో ఆయోధ్య రామమందిర సెట్టింగ్‌లో నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణానికి భద్రాచలం ఆలయ ఆస్థాన పండితులు వస్తున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో నిర్వాహకుల పేరుతో ఒక రీల్ చక్కర్లు కొడుతోంది. వివాదంగా మారిన వీడియోలో అంశాలపై భద్రాచలం దేవస్థానం అధికారులు స్పందించారు. భద్రాచలం దేవస్థానం ఏఈవోలు భవానీ రామకృష్ణారావు, శ్రవణ్‌కుమార్ ఇందుకు సంబంధించి ఒక వీడియో సందేశాన్ని ఆదివారం రాత్రి విడుదల చేశారు. సదరు సంస్థ వారు నిర్వహించే కల్యాణానికి భద్రాచలం దేవస్థానానికి ఎలాంటి సంబంధం లేదని, తమ దేవస్థానం నుంచి ఎవరూ ఆ కల్యాణంలో పాల్గొనేందుకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. భద్రాద్రి దేవస్థానం కాపీరైట్ హక్కు ఉందని దేవస్థానం అధికారులు.. అతిక్రమించిన వారు చట్టరీత్యా శిక్షార్హులవుతారని హెచ్చరిస్తున్నారు.

సింగరేణి సివిల్ అధికారి బెనిఫిట్స్‌ను
నిలిపివేసిన యాజమాన్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రుద్రంపూర్, (సింగరేణి) జూలై 20 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్పొరేట్ సివిల్ విభాగంలో బదిలీ అయిన అధికారి బెనిఫిట్స్‌ను సింగరేణి యాజమాన్యం నిలిపివేసింది. సింగరేణిలో 'సివిల్ ' మాయాజాలం.. అత్యవసర కార్యక్రమంలో మస్టర్ల నిర్వహణలో అధికారుల ఇష్టానుసారం, కాంట్రాక్టర్ల తప్పులను వెనుకేసుకొస్తున్న వైనం పారిశుధ్య టెండర్లలో గోల్‌మాల్.. కాంట్రాక్టర్‌కు రూ.9.40లక్షల రికవరీకి యాజమాన్యం ఆదేశాలు అనే శీర్షికతో జూన్ 21న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై యాజమాన్యం స్పందించింది. గత నెల పదవీ విరమణ చేసిన సివిల్ అధికారికి యాజమాన్యం నుంచి రావాల్సిన బెనిఫిట్స్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. మస్టర్లలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ విభాగం విచారణను కొనసాగిస్తోన్నారు. మస్టర్లలో ప్రమేయం ఉండటంతో కార్పొరేట్ సివిల్ విభాగం నుంచి సత్తుపల్లి ఏరియాకు బదిలి అయిన అధికారికి సైతం చార్జిషీట్ అందించినట్లు తెలిసింది. మస్టర్ల అవకతవకలతోపాటు సింగరేణికి సంబంధించిన కలపను సైతం ఇతర ప్రాంతాలకు తరలించారనే ఫిర్యాదుపై విజిలెన్స్ అధికారులు విచారణను వేగవంతం చేస్తున్నారు.

విభజన సమస్యలు.. చర్చకొచ్చేనా?

(5వ పేజీ తరువాయి)

సమస్యలు ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో కలపాలని, పంచాయతీల తీర్మానాలు చేసి రాష్ట్రపతి, గవర్నర్‌ను కలిసినా స్పందన లేదు. ఈసారి సమావేశాల్లో ఎంపీలు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

జాతీయస్థాయిలో అనేక సమస్యలు

జిల్లాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పరిధిలో పలు శాఖల నుంచి అనేక సమస్యలున్నాయి. కొత్తగూడెం ఎయిర్‌పోర్టు ఏర్పాటు, భద్రాచలంనుంచి భూపాలపట్నం జాతీయ రహదారి, జగ్గయ్యపేట - కొత్తగూడెంతో పాటు పలు రహదారుల ప్రతిపాదనలు, మణుగూరు-రామగుండం, భద్రాచలం-కిరండోల్, సత్తుపల్లి-కొండపల్లి, భద్రాచలం-కొవ్వూరు రైల్వేలైన్ల నిర్మాణం నిధుల కేటాయింపు సమస్యలు అనేకం ఉన్నాయి. వీటితో పాటు గోదావరి నదిని జాతీయ జలమార్గంగా మార్చి జలరవాణా అభివృద్ధి చేయాలని గతంలో కేంద్రం ప్రతిపాదించింది. తద్వారా తెలంగాణకు సముద్ర జలరవాణ, గోదావరి ద్వారా అనుసంధానమయ్యే అవకాశం ఉంది. గోదావరి నుంచి కాకినాడ పోర్టుకు సరుకు రవాణా జరిగే పరిస్థితి ఉంది. జాతీయ జలరవాణాపైనా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. అలాగే గంగానది ప్రక్షాళన వలే గోదావరి నదిన జాతీయ జలకాలుష్య నివారణ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. తద్వారా గోదావరిలో కలిసే వ్యర్థ పదార్థాలు, మురికినీరు నివారణ సాధ్యమవుతుంది. అలాగే భద్రాచలం-ఏటూరునాగారం జాతీయ రహదారికి కూడా నిధులు మంజరుకావాల్సి ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పర్యాటక, ఆధ్యాత్మిక విభాగాలకు సంబంధించి నిధులు జిల్లాకు కేటాయించాల్సిన అవసరం ఉంది. ఖమ్మం ఖిల్లా, భద్రాచలం రామాలయంతో పాటు కిన్నెరసాని అభయారణ్యం తదితర ప్రాజెక్టులకు కూడా కేంద్రం నుంచి నిధులు రావాలి. వీటిపైనా ఎంపీలు దృష్టిసారించి ఉభయసభల్లో ప్రశ్నిస్తేనే కేంద్రం నుంచి స్పందన ఉంటుంది. ప్రతిసారి లోక్‌సభ సమావేశాల్లో ఎంపీలు జాతీయ, రాష్ట్రస్థాయి అంశాలు, సమస్యలపైనే ఫోకస్ పెడుతున్నారు. ఉమ్మడి జిల్లా అంశాలను సభలో ప్రశ్నించలేకపోతున్నారు. ఈసారి సమావేశాల్లో ఉమ్మడి జిల్లా సమస్యలు లోక్‌సభ సమావేశాల్లో ప్రస్తావించాలని ప్రజానీకం కోరుతుంది.

ఐదుపంచాయతీలపై రాజ్యసభలో ప్రస్తావిస్తా
రేణుకాచౌదరి, రాజ్యసభ సభ్యురాలు

భద్రాచలాన్ని ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాముడి జపం చేస్తోంది కానీ ఇక్కడ రాముడు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. ఈ ఐదు పంచాయతీలతో ఏపీ వారికి కూడా ఉపయోగంలేదు. ఇవి ముంపు గ్రామాలు కావు. అందువల్ల ఈ ఐదు పంచాయతీలు తెలంగాణలో తిరిగి కలిపితే భద్రాచలం అభివృద్ధి వేగవంతం అవుతుంది. రామాలయ భూములు కూడా ఏపీలోకి వెళ్లడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే జిల్లాకు సంబంధించిన ఎయిర్‌పోర్టు ఏర్పాటు, ఇతర సౌకర్యాల గురించి రాజ్యసభలో ప్రశ్నించి కేంద్రంపై ఒత్తిడి తెస్తా.

సమస్యలు ప్రస్తావిస్తా
రఘురాంరెడ్డి, ఖమ్మం ఎంపీ

లోక్‌సభ సమావేశాల్లో కాంగ్రెస్ లోక్‌సభ పక్షం ఆయా అంశాలపై మాట్లాడేందుకు కొన్ని సూచనలు చేసింది. శాఖల పరంగా ఆయా అంశాలను మాట్లాడతా. అలాగే కేంద్రం ప్రవేశ పెట్టే బిల్లులపై కూడా చర్చల్లో పాల్గొని ప్రజల ఇబ్బందులను లేవనెత్తుతా. జిల్లాకు సంబంధించిన సమస్యల విషయంలోనూ జీరో అవర్‌లో ప్రశ్నించి పరిష్కారానికి కృషిచేస్తా.

రాష్ట్ర సమస్యలను ప్రస్తావిస్తా
వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ పక్ష ఉపనేత

బీఆర్ఎస్ రాజ్యసభ పక్ష ఉపనేతగా ఈసారి పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకెళ్తా. ప్రధానంగా 42శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేస్తాం. బయ్యారం ఉక్కుపరిశ్రమతో పాటు భద్రాచలంలోని ఐదు పంచాయతీల సమస్య సభ దృష్టికి తీసుకెళ్తా. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో ఇతర రాష్ట్రాల వారికి కాకుండా స్థానికులకే ఉద్యోగాలు ఇస్తే న్యాయం జరుగుతుంది. అలాగే తెలంగాణలోని కేంద్రం పరిధిలోని పలు అంశాలను కూడా ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా.

ఇందిరమ్మ ఇంటి పేరిట.. ఇసుక అక్రమ రవాణా

- రాయిపాడు నుంచి ఇసుక తరలింపు
- ట్రాక్టర్‌ను పట్టుకున్న అధికారులు
- రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారుల నిఘా కరువు
- శనివారం రాత్రి పలు ట్రాక్టర్ల తరలింపు, ఆదివారమూ అదేతీరు

ఆళ్లపల్లి,జూలై 20(ఆంధ్రజ్యోతి) ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఇల్లెందు మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుకను, ఆళ్లపల్లి మండలం, రాయిపాడు కిన్నెరసానివాగు నుంచి ఇసుకను తరలించేందుకు ఆళ్లపల్లి రెవెన్యూ అధికారులు ఆదివారం సెలవు అయినా వర్షాలు, వాగుల ప్రవాహంతో ఇబ్బందులు వస్తాయన్న ముందస్తు ఆలోచనతో కూపన్లు జారీ చేశారు. ఆదివారం ఇల్లెందు నుంచి రాయిపాడుకు ఇసుకకు వచ్చిన 10ట్రాక్టర్లలో కొన్నింటికి కూపన్లు ఉన్నపట్టికి మరి కొన్నింటికి ట్రాక్టర్ వేరు, కూపన్ మరోకటి ఉండటంతో విషయం బయటకు వచ్చింది. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారించారు. డ్రైవర్లు పొంతనలేని సమాధానం ఇచ్చారు. దాంతో రెవెన్యూ అధికారులు కూపన్లు జారీ చేసింది మేమే కదా, తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు హుటాహుటిన రాయిపాడుకు చేరుకున్నారు. రెండు ట్రాక్టర్లను తమ అదుపులోకి తీసుకున్నారు. రెవెన్యూ కార్యాలయానికి తరలించగా, చివరికి రెవెన్యూ కార్యాలయంలో ట్రాక్టర్ ఉండటం గమనార్హం. శనివారం రాత్రి అనంతోగు నుంచి పలు ట్రాక్టర్లు ఏ అనుమతి లేకుండా వెళ్లడంతో పాటు, వారంనుంచి జరుగుతున్న ఈ ఇసుక రవాణ అధికారుల కనుసన్నల్లో ఎన్ని అనుమతి లేకుండా తరలించారో అని స్థానికులు చెబుతున్నారు. ఇటివలే ఇల్లెందు మండలంలో పూర్తి అయిన పలు సీసీ రోడ్లకు ఆళ్లపల్లి మండలంలోని అనంతోగు నుంచి అనేక ఇసుక ట్రాక్టర్లు తరలించారు.

పట్టుబడిన ట్రాక్టర్ పరిస్థితేంటి?

పట్టుపడిన ఇసుక ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పోలీస్ స్టేషన్‌కు తరలించాల్సింది ఉండగా, ఆదివారం సెలవు అయినా తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఆళ్లపల్లి మండలం మారుమూల ప్రాంతం, తహసీల్దార్ కార్యాలయాలం గ్రామానికి దూరంగా ఉండటంతో, రక్షణ లేకపోవడంతో గతం నుంచి చూస్తే పట్టుబడిన ట్రాక్టర్లు పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, ఈసారి మాత్రం తహసీల్దార్ కార్యాలయానికి తరలించడంపై అనేక అనుమానాలు వస్తున్నాయి. ఏ రక్షణలేని తహసీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ ఎంతవరకు క్షేమమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఇసుక ట్రాక్టర్

వైరాలో చుక్కాని లేని నావ..

- నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు నాయకత్వం కరువు
- మదన్‌లాల్ మరణంతో కార్యకర్తల్లో నైరాశ్యం
- రాజకీయాలకు దూరంగా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్

వైరా,జూలై 20(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న తరుణంలో వైరా నియోజకవర్గంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి చుక్కాని లేని నావలాతయారైంది. 2023 నవంబరులో బీఆర్ఎస్ ఓడిన నాటి నుంచి ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో ఆపార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ ఈ ఏడాది జూన్ 23న హఠాన్మరణం చెందడం ఆపార్టీకి తీరని లోటుగా మారింది. 21నెలల కాలంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకలాపాలు నిర్వహించే నాథుడే కరువయ్యారు. మదన్‌లాల్ మరణించక ముందు 15నెలల కాలంలో కూడా ఆయన ఏన్కూరు, కారేపల్లి, జూలూరుపాడ్ మండలాల్లో ఒకట్రెండుసార్లు పరామర్శలకు మాత్రమే పరిమితమయ్యారు. వైరా, కొణిజర్ల మండలాల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. మేలో వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు ముందు అంటే ఏప్రిల్ నుంచి మాత్రమే మదన్‌లాల్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించారు. బహిరంగ సభకు వైరా నియోజకవర్గం నుంచి కార్యకర్తలను సమీకరించే బాధ్యతలు ఆయనే నిర్వహించారు. మళ్లీ నియోజకవర్గంలో ఆయన పర్యటనలు మొదలు పెట్టి నైరాశ్యంలో ఉన్న పార్టీ శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపుతున్న సమయంలో ఆయన హఠాన్మరణం చెందారు. ఇక దాంతో ఆపార్టీలో పూడ్చలేని అగాధం ఏర్పడింది.

నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఎవరో...

నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా ఉన్న మదన్‌లాల్ హఠాన్మరణం తర్వాత ఆలోటును పూడ్చే నేత ఎవరో కూడా తెలియక పార్టీ కార్యకర్తలు గందరగోళంలో ఉన్నారు. దాంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పరిస్థితి నానాటికి తీసికట్టుగా తయారవుతుంది. 2009నుంచి 2023వరకు ఈనియోజకవర్గంలో ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం వహించినప్పటికీ ఇప్పుడు ఆపార్టీ మనుగడే ప్రశ్నార్థకమైంది. 2009లో మహాకూటమి నుంచి సీపీఐ ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ బాణోతు చంద్రావతి ఆపదవి కాలం చివర్లో సీపీఐని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఉన్న చంద్రావతి బీఆర్ఎస్ నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో సీపీఎం మద్దతుతో వైసీపీ అభ్యర్థిగా పోటీచేసిన బాణోతు మదన్‌లాల్ విజయం సాధించారు. ఆతర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. 2018 ఎన్నికల్లో మదన్‌లాల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి లావుడ్యా రాములు నాయక్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన రాములునాయక్ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. అయినప్పటికీ 2023ఎన్నికల్లో ఎమ్మెల్యే రాములునాయక్ స్థానంలో ఆయనపై ఓడిపోయిన మదన్‌లాల్‌కే బీఆర్ఎస్ టిక్కెట్ కట్టబెట్టారు. అయినా మదన్‌లాల్ సైతం కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాందాస్‌నాయక్ చేతిలో ఓటమి చవిచూశారు. మొత్తంగా మదన్‌లాల్ స్వతంత్ర అభ్యర్థిగా ఒకసారి, వైసీపీ నుంచి ఒకసారి, బీఆర్ఎస్ నుంచి రెండుసార్లు పోటీచేసినప్పటికీ మూడుసార్లు ఓడిపోయి ఒక్కసారి మాత్రమే గెలిచారు. బీఆర్ఎస్ ఆయనపై విశ్వాసం ఉంచినప్పటికీ ఇక్కడి ప్రజల నుంచి ఆయన విశ్వాసాన్ని చూరగొన లేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024లో జరిగిన ఎంపీ ఎన్నికలకు ముందు మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. ప్రస్తుతం ఆయన రాజకీయాలకు దూరంగా తటస్థంగా ఉంటున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలను నడిపించేదెవరో...

కొద్దినెలల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఓవైపున అధికార కాంగ్రెస్, మరోవైపున వామపక్షాలు, తెలుగుదేశం సిద్ధమవుతున్నాయి. కానీ ఈ నియోజకవర్గంలోని ఐదుమండలాల్లో బీఆర్ఎస్‌కు దిశానిర్ధేశం చేసే నాయకుడే కరువయ్యారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే బాణోతు చంద్రావతి బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. మరో మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ ఆపార్టీకి రాజీనామా చేసి తటస్థంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పదవిని అధిష్ఠానం ఎవరికి కట్టబెడుతుందో తెలియని అయోమయ పరిస్థితి ఉంది. 2009లో ప్రజారాజ్యం నుంచి ఆతర్వాత బీఆర్ఎస్ నుంచి టిక్కెట్ ఆశించిన జూలూరుపాడ్ మండలానికి చెందిన లకావత్ గిరిబాబు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పదవిపై ఆశ పెట్టుకున్నారు. ఆయన ఇన్‌చార్జ్ బాధ్యతలను దక్కించుకునేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు.మాజీఎమ్మెల్యే బాణోతు చంద్రావతి కూడా ఇన్‌చార్జ్ బాధ్యతలు తనకే లభిస్తాయనే ఆశాభావంతో ఉన్నారు. అయితే ఇక్కడ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా ఉండి హఠాన్మరణం చెందిన మదన్‌లాల్ సతీమణి మంజులను బీఆర్ఎస్ రాజకీయాల్లోకి తీసుకువస్తారనే చర్చ కూడా నడుస్తోంది. ఆమెగతంలో ఈర్లపూడి ఎంపీటీసీగా పనిచేశారు. ఆతర్వాత పూర్వపు ఖానాపురం హవేలి పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేశారు. ఆఎన్నికల్లో మంజులపై సీపీఎం అభ్యర్థి కొడెం తార విజయం సాధించారు. మదన్‌లాల్ ఇక్కడ ఎమ్మెల్యేగా వైసీపీ, బీఆర్ఎస్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్న సమయంలో మంజుల ఈనియోజకవర్గ రాజకీయాల్లో ఎన్నడూ జోక్యం చేసుకోలేదు. భర్త మదన్‌లాల్ హఠాన్మరణం చెందడంతో మంజులకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు కట్టబెడితే సానుభూతి ఏర్పడి పార్టీకి సానుకూల వాతావరణం ఉంటుందని కొంతమంది కార్యకర్తలు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. ఏదీఏమైనా వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పరిస్థితి చుక్కాని లేని నావలా ఉండటంతో ఆపార్టీ శ్రేణులు నైరాశ్యంలో ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

» ఉమ్మడి జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి



శిక్షణలో పాల్గొన్న తపాలా ఉదోగులు

ఖమ్మం మామిళ్లగూడెం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆలోచనలకు తగినట్లు తపాలాశాఖలో వస్తున్న నూతన సాంకేతికత పరిజ్ఞానాన్ని సిబ్బంది అలవర్చుకోవాలని ఉమ్మడి జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి కోరారు. పోస్టల్‌లో ఐటీ 2-0 సాఫ్ట్‌వేర్ ఆవిష్కరణలో భాగంగా ఉమ్మడి ఖమ్మం డివిజన్‌లో ఉద్యోగులకు ఆదివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలాశాఖలో ఆవిష్కరించనున్న 2.0 సాఫ్ట్‌వేర్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఉద్యోగులు నూతన సాంకేతికపై అవగాహన కల్పించుకుని ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలను అందించాలన్నారు. ఈనెల 22 నుంచి తపాలాసేవలు తిరిగి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ బి. హుస్సేన్, పి. శ్రీకాంత్, వై. పుల్లారావు సిబ్బంది అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ అధికారులు, పోస్టు మాస్టర్లు, పోస్టల్ అసిస్టెంట్లు, మెయిన్ ఓవర్సీలు హాజరయ్యారు.

ఆక్రమణలు, అధికారులపై దాడులు సహించం

» అటవీ భూములపై కొందరు రాజకీయం చేస్తున్నారు

» ఖమ్మం డీఎఫ్‌వో సిద్ధార్థవిక్రమ్‌సింగ్

» అటవీశాఖ సిబ్బందిపై దాడుల చిత్రాలు విడుదల



డీఎఫ్వో విడుదల చేసిన అటవీశాఖ సిబ్బందిపై దాడులు చేసిన చిత్రాలు

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అటవీభూముల ఆక్రమణ, విధుల్లో ఉన్న అటవీశాఖ సిబ్బందిపై దాడులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. అటవీ రేంజ్ పరిధిలో ఉన్న అటవీ భూముల్ని కాపాడటమే అటవీశాఖ లక్ష్యమని, గతంలోనే అటవీ హక్కుల చట్టానికి అనుగుణంగా భూములు పంపిణీ జరిగిందని, అయితే ఇటీవల కాలంలో కొంత మంది నాయకులు రాజకీయాల కోసం ప్రజల్ని ముందు పెట్టి అటవీభూములు పొందేందుకు చూస్తున్నారని అన్నారు. సింగరేణి, తాళ్లగూడెం, ఊట్కూరు, చీమలపాడు ఫారెస్ట్ రేంజ్‌లో అటవీశాఖ అధికారులపై జరిగిన దాడుల ఫొటోలను మీడియాకు విడుదల చేశారు. 2020-2021 సంవత్సరంలో రూ.60లక్షల వ్యయంతో వనసంరక్షణ మొక్కలను అటవీశాఖ ప్రాంతంలో నాటటం జరిగిందన్నారు. అయితే ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన కొంత మంది వ్యక్తులు ఏపుగా పెరిగిన 33,848 మొక్కలను నరికి ఆయా ప్రాంతాన్ని వారు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని తెలిపారు. దీంతో 2022-2025 మధ్య కాలంలో 40 మందిపై కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు. కాగా ఈనెల 16న తాళ్లగూడెం ఫారెస్ట్ సెక్షన్ అధికారి శిల్ప, బీఆర్‌పురం సెక్షన్ అధికారి చక్రవర్తిలు కలిసి చీమలపాడు ఫారెస్ట్‌లోకి వెళ్లగా కొంతమంది వ్యక్తుల సమూహం వచ్చి అటవీశాఖ అధికారులపై కారం పొడి చల్లి, రాళ్లు రువ్వుతూ దాడులు చేశారని ఇట్టి కేసులో 2025లో మరో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కాగా ఇటువంటి సంఘటనలపై కొంతమంది వ్యక్తులు కావాలనే మీడియాకు, సోషల్ మీడియాకు తప్పుగా సమాచారం అందించి ప్రభుత్వానికి అపకీర్తి తెచ్చే ప్రయత్నాలు చేశారని పేర్కొన్నారు. అటవీ ఆక్రమణలు, వన్యప్రాణుల సంరక్షణ వంటి అంశాల్లో అటవీ చట్టాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ రేంజ్ పరిధిలో ఉన్న ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని, ప్రలోభాల మాటలు విని కేసులు నమోదుకు గురి కావొద్దని జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్ కోరారు.

భాషకు బాసటగా నిలిచేవారేరీ?

» అమ్మ భాషకు దూరమవుతున్న ఆదివాసీలు

» కోయ నిఘంటువు ప్రచురణ ఇంకెప్పుడో!

» నేడు కోయభాష దినోత్సవం



భద్రాచలం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): తెగ పుట్టుక...ఉనికి ఆ భాష ద్వారా గుర్తిస్తారు. ప్రపంచానికి సైతం భాష ద్వారానే సంస్కృతి, సంప్రదాయాలు వెలుగులోకి వస్తాయి. అదేవిధంగా కుటుంబాలు, స్నేహితులు, బంధువుల మధ్య అప్యాయత, అనురాగం పెంపొందడానికి భాష ఒక వారధిగా నిలుస్తుంది అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. అయితే ఇటీవల కాలంలో మారుతున్న ఆధునిక పోకడలతో ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలు తమ మాతృభాషకు దూరమవుతున్నారని ఆదివాసీ పెద్దలు సైతం వాపోతున్నారు. మాతృభాషను మరవడం అంటే కన్నతల్లిని మరవడమేనని వారు స్పష్టం చేస్తున్నారు. కోయభాష నేర్చుకోవడం ద్వారా తరతరాలుగా వస్తున్న తమ సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించేందుకు దోహదపడుతుందంటున్నారు. అలాగే తాతముత్తాతల కాలం నాడు వారు ఆలపించిన కోయ గేయాలు, పాటలు, కథలు, పండుగలు, జీవన విధానం అంతా తెలుసుకోవడమే కా కుండా



పరిరక్షించేందుకు ఎంతగానో దోహదపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. సోమవారం కోయభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

కోయభాషకు బాసటగా నిలవాలని వినతి

కోయభాషకు బాసటగా నిలిచివారు ఎవరు అని ఆదివాసీ సంఘాల నాయకులు వాపోతున్నారు. తరతరాలుగా అడవి తల్లిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీలు భాష సంస్కృతి సంప్రదాయాలను ప్రాణంగా భావిస్తారు. అలాంటి పరిస్థితుల్లో ఇటీవల వివిధ కారణాలతో ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో సైతం ఆదివాసీలు తమ భాషకు దూరమవుతున్నారనే ఆవేదన ఆదివాసీ సంఘాల్లో సర్వత్రా వ్యక్తమవుతోంది. ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యా సంస్థల్లో ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మాతృభాషలో విద్యాబోధనకు 2004-05లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భద్రాచలం పర్యటనకు వచ్చిన సమయంలో కోయ భారతిని కూనవరం మండలం నర్సింగపేట ఆశ్రమ పాఠశాలలో ఆవిష్కరించారు. ఆనాడు ప్రయోగాత్మకంగా పది పాఠశాలల్లో ఆరంభించారు. అనంతరం 2005-06 విద్యా సంవత్సరంలో 50 పాఠశాలలకు విస్తరింపజేశారు. 2006-07లో రెండో తరగతికి కోయభారతి పుస్తకాలను రూపొందించి అనంతరం ఐదో తరగతి వరకు వాటిని విస్తరింపజేశారు. కాగా గిరిజన సంక్షేమ శాఖ, సర్వశిక్ష అభియాన్ సంయుక్తంగా 2011-12 వరకు 250 పాఠశాలల్లో కోయభారతిని అమలు చేశారు. అనంతరం ప్రత్యేక కారణాల నేపథ్యంలో కోయభారతిపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టిసారించకపోవడంతో ఆ అంశం మరుగునపడింది. ఏజెన్సీలోని గిరిజన విద్యా సంస్థల్లో మాతృభాషలో బోధనకు కోయ భాషపై పట్టున్న స్థానికులను వాలంటీర్లుగా నియమించేవారు. ఆ పద్ధతి ఇటీవల కాలంలో నిలిచిపోయింది. అలాగే గతంలో సర్వశిక్ష అభియాన్ గిరిజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా కోయభాష పురోగతికి కృషి చేయగా నేడు ఆ పరిస్థితి లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రాథమికస్థాయిలో విద్యార్థులకు ప్రతి రోజు ఒక పిరియడ్‌ను ఏర్పాటు చేసి గేయాలు, పాటలు కథలు పండుగలు జీవన విధానం కోయభాషలోనే నేర్పాలని దీని ద్వారా భాష పరిరక్షణ జరుగుతుందని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

181 పాఠశాలల్లో కొయబాష అమలు

కోయభాషను పటిష్టవంతం చేసేందుకు గతంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని పీఎంఆర్‌సీలో ఇందుకోసం కసరత్తు నిర్వహించారు. భాషపై పట్టున్న ఉపాధ్యాయులను గుర్తించి వారి ద్వారా పదివేల పదాలతో కోయ నిఘంటువును తీర్చిదిద్దగా వెలుగులోకి తీసుకురావాలన్న ప్రయత్నం అర్ధాంతరంగా ఆగిపోయింది. నేటికి ఈ విషయమై ఎటువంటి కసరత్తు జరగకపోవడం బాధాకరమనే వ్యాఖ్యలు ఆదివాసీ సంఘాల నుంచి వ్యక్తమవుతున్నాయి. 2019లో అంతర్జాతీయ ఆదిమజాతుల భాష సంవత్సరంగా ప్రకటించడంతో ఆనాడు అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ ఐటీడీఏల పరిధిలో ఉన్న ఆదిమ తెగల భాషల తెగల పరిరక్షణ కోసం భద్రాచలం ఐటీడీఏ పరిధిలో కోయ, ఇతర భాషల పటిష్టతకు చర్యలు చేపట్టారు. ఆనాడు ఉమ్మడి జిల్లాలో కోయభాష 181 పాఠశాలల్లో అమలు చేశారు. కాగా 2019లో అప్పటి ఐటీడీఏ పీవో పమేల సత్పతి గిరిజన మాతృభాషలో విద్యాబోధన కోసం గిరిజన బాలగేయాల సీడీ రూపకల్పన చేశారు. గిరిజన గాయకులతో కోయవాచకంలో గేయాలను పాడించి సీడీలను రూపొందించారు. ఏజెన్సీలోని గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో వీటిని పంపిణీ చేశారు. నాడు రాష్ట్రస్థాయిలోనే భద్రాచలం ఐటీడీఏ సరికొత్త ప్రయోగం చేసింది.

కోయభాషలో మాట్లాడుతున్న పీవో రాహుల్

భద్రాచలం ఏజెన్సీలో అధికంగా ఉండే ఆదివాసీలకు వారి మాతృభాషలోనే మాట్లాడితే వారికి అన్ని అర్ధమవుతాయని భావించిన భద్రాచలం ప్రస్తుత ఐటీడీఏ పీవో బి.రాహుల్ కోయభాషలోనే పలుమార్లు మాట్లాడటం విశేషం. గత ఏడాది బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజును పురస్కరించుకొని (ఆగస్టు 9) వారం రోజుల్లోనే భాషను నేర్చుకుని కోయభాషలో మాట్లాడటం అందరిని ఆశ్చర్య చకితుల్ని చేసింది. అలాగే ఐటీడీఏలో పని చేస్తున్న ఉద్యోగులకు స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ సమయాల్లో వారి పనితీరును మెచ్చుకుంటూ ఇచ్చే ప్రశంసా పత్రాలను కోయభాషలో ముద్రించి ఇవ్వడం విశేషం. అలాగే ఆహ్వాన పత్రికల్లోనూ కోయభాషను పొందుపర్చడం గమనించదగ్గ విషయం. ఇదే రీతిలో ప్రభుత్వం ఉన్నతాధికారులు తమ భాషకు బాసటగా నిలిస్తే భవిష్యత్‌లో తరాలు మారినా తమ మాతృభాష కోయభాష సుస్థిరంగా నిలుస్తుందని ఆదివాసీలు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం సైతం ఆ దిశగా చర్యలు చేపట్టాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

ఆశ్రమపాఠశాల విద్యార్థినికి పాముకాటు

దుమ్ముగూడెం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గౌరారం గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల విద్యార్థిని కంగాల నవ్యశ్రీ ఆదివారం పాముకాటుకు గురైంది. ఆశ్రమ పాఠశాల కాంపౌండులో తాము ఉంటున్న గది నుంచి భోజనం కోసం మరో గదికి వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యంలో కాలికి పాము కరిచింది. నవ్యశ్రీ పైడిగూడెం గడ్డోరుగుంపునకు చెందిన బాలిక కాగా గౌరారం ఆశ్రమపాఠశాలలో ఆరోతరగతి చదువుతోంది. తొలుత దుమ్ముగూడెం పీహెచ్‌సీలో ప్రాథమిక వైద్యం అనంతరం 108 వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రామయ్యసేవలో ప్రముఖులు

» స్వామివారిని దర్శించుకున్న భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్, సినీ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల



జ్ఞాపికను అందజేస్తున్న దేవస్థానం ఈవో

భద్రాచలం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని ఆదివారం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ దర్శించుకున్నారు. కలెక్టర్‌తో పాటు ముంబాయి ఫోర్స్ ప్రాజెక్టు ఐఐటీకి చెందిన ప్రొఫెసర్ కన్నన్ మౌద్గల్యలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఈ సమయంలో వారికి దేవస్థానం తరపున స్వామి వారి చిత్రపటాన్ని దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి అందజేశారు. కాగా ఆదివారంను పురస్కరించుకొని ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. స్థానిక చిత్రకూట మండపంలో జరిగిన కల్యాణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భద్రాచలం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): చిన్ననాటి నుంచి దర్శకరత్న దాసరి నారాయణరావు సినిమాలంటే తనకెంతో ఇష్టమని మధ్య తరగతి కుటుంబాలకు సంబంధించిన చిత్రాలు ఆయన ఎన్నో తీసారని దీంతో దర్శకుడిగా నాకు ప్రేరణగా దాసరి గారే నిలిచారని ప్రముఖ సినీ దర్శకులు శ్రీకాంత్ అడ్డాల అన్నారు. భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి నిత్యకల్యాణంలో సైతం ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ 2008లో తను సినీతెలుగు చలనచిత్ర పరిశ్రమలోకి రావడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఆరు సినిమాలకు దర్శకత్వం వహించడం జరిగిందన్నారు. తాజాగా కూచిపూడి వారి వీధిలో సినిమాకు సంబంధించిన కసరత్తు జరుగుతోందని పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు. భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని శ్రీకాంత్ అడ్డాల పేర్కొన్నారు.



కుటుంబ సభ్యులతో రామాలయంలో శ్రీకాంత్ అడ్డాల

ఎలుకల మందుతిని మహిళ మృతి

ఖమ్మం రూరల్, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఎలుకలమందు తిని ఓ మహిళ మృతి చెందిన సంఘటన ముత్తగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ముత్తగూడెం గ్రామానికి చెందిన దామళ్ల లక్ష్మీబాయమ్మ(75) అనారోగ్య కారణంతో ఈ నెల 18న ఇంట్లో ఉన్న ఎలుకల మందును అన్నంలో కలుపుకుని తిన్నది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు మరుసటి రోజు చెప్పడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు...

చింతకాని, జూలై 20(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ మండల కేంద్రానికి చెందిన కోలా శ్యామ్ (30) ఆదివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్యామ్ కుటుంబ కలహాల నేపథ్యంలో శనివారం ఉదయం లచ్చగూడెం గ్రామ సమీపంలోని స్టేడియం వద్ద తన కారులోనే పురుగుల మందు తాగి అన్న సైదులుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని అతడిని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుని సోదరుడు సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు కుటుంబాల మధ్య ఘర్షణ

● పలువురికి గాయాలు

మధిర రూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మధిర మునిసిపాలిటీ పరిధిలోని అంబారుపేట గ్రామంలో ఆదివారం పొలాల గట్టుకు సంబంధించి రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సీ కాలనీకి చెందిన కొచ్చర్ల వెంకయ్యబాబు, లకుమాల చంద్రమౌళిలు పక్కపక్కనే ఉన్న పొలాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఈనెల 17న ఆపొలాల వద్ద గట్టు మీద గడ్డి వేసే విషయంలో వెంకయ్యబాబు, చంద్రమౌళిలు మధ్య ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఇరువురికి గాయాలయ్యాయి. అయితే ఆదివారం చంద్రమౌళికి చెందిన బంధువులు వెంకయ్యబాబు ఇంటికి వెళ్లి ఈనెల 17న ఘర్షణ జరిగిన విషయాన్ని ప్రస్తావించారు. ఆసమయంలో రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం చోటుచేసుకొని ఘర్షణకు దారి తీసింది. ఈఘర్షణలో కొచ్చర్ల అరుణ్, కొచ్చర్ల దాసుకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో వారిని చికిత్స కోసం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అరుణ్, దాసులపై దాడి చేసిన తంబి, రాజేష్, గోపాల్‌తోపాటు మరో ముగ్గురిపై బాధితులు మధిరటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

» ఇందిరమ్మ జాబితాలో తల్లిపేరు లేకపోవడంతో మనస్తాపం!



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దాసు

వైరా, జూలై 20 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ 14వ వార్డుకు చెందిన కట్ల నాగరాజు అనే యువకుడు ఎలుకల నివారణ మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన తీవ్ర కలకలం రేపింది. శనివారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఈ సంఘటన గురించి బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాలివీ.. 14వ వార్డుకు చెందిన కట్ల శ్రావణి పేరుతో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశారు. తమకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని నాయకులు, అధికారులను వేడుకున్నప్పటికీ జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో మనస్తాపానికి గురైన నాగరాజు ఎలుకల నివారణ మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడని కుటుంబసభ్యులు తెలిపారు. వెంటనే నాగరాజును కుటుంబసభ్యులు వైరాలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇదిలా ఉంటే వైరాలోని ఒక ప్రైవేట్ స్టోర్‌లో పనిచేస్తున్న నాగరాజును.. సదరు స్టోర్ యజమాన్యం పనిలో నుంచి తీసివేయటం కూడా అతడి ఆత్మహత్యాయత్నానికి మరో కారణమని సమాచారం. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

మల్లెలమడుగులో భారీ చోరీ

» 20తులాల బంగారు ఆభరణాల అపహరణ



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ అశోకొరెడ్డి

అశ్వాపురం, జూలై 20(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఆదివారం ఓ ఇంట్లో పట్టపగలు గుర్తుతెలియని వ్యక్తులు భారీ చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న సుమారు 20తులాల బంగారు ఆభరణాలను అపహరించారు. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లెలమడుగు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న కొండా తిరుపతయ్య కుటుంబ సభ్యులు ఆదివారం ఇంటికి తాళాలు వేసి భద్రాచలం వెళ్లారు. సాయంత్రం 4గంటల సమయంలో యజమాని తిరుపతయ్య ఇంటికి చేరుకుని తాళాలు తీసిచూడగా, ఇంటివెనుక తలుపు గడియ తీసి ఉండటం గమనించి, ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువా తెరిచి ఉంది. బీరువాలో ఉన్న సుమారు 20తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు నిర్ధారించుకుని పోలీసులకు సమాచారం అందించారు. కాగా ఇంట్లో ఎవ్వరూలేని విషయాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వెనుక తలుపును పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని అశ్వాపురం సీఐ అశోకొరెడ్డి పరిశీలించి వివరాలు సేకరించారు. క్లూస్‌టీంను రప్పించి వేలి ముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


పేకాట స్థావరంపై పోలీసుల దాడి

● రూ.95వేల నగదు, రెండు కార్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం

పాల్వంచ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన పాల్వంచ మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలానికి చెందిన ఇద్దరు, కొత్తగూడేనికి చెందిన ఏడుగురు, పాల్వంచకు చెందిన ఒకరు మొత్తం 10మంది కలిసి మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని ఓ లాడ్జిలో పేకాట ఆడుతున్నారనే సమాచారం పోలీసులకు అందింది.

దీంతో పాల్వంచ సీఐ సతీష్ ఆదేశాల మేరకు రూరల్ ఏఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి రూ.95 వేల నగదు, పది సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం, రెండు కార్లను స్వాధీనం చేసకున్నారు. వీరు పదిమందితో పాటుగా లాడ్జి నిర్వహకుడిపై కేసు నమాదు చేసినట్లు సీఐ సతీష్ తెలిపారు.

స్థానిక ఎన్నికలకు అధికారుల సన్నద్ధం




కొత్తగూడెం, కలెక్టరేట్ జూలై 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా తాము సిద్ధంగానే ఉన్నట్లు పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ అధికార యంత్రాంగం చెప్తుంది. ఇప్పటికే బూత్ లెవల్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం పూర్తి చేశారు. జిల్లాలో 4,200 పోలింగ్ బూత్‌లను గుర్తించినట్లు తెలుస్తోంది. గ్రామపంచాయతీ ప్రీసైడింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి స్థితి గతులను సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ఏర్పాట్ల వివరాలు రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషన్‌కు ఎప్పటికప్పుడు నివేదికలు అందచేస్తున్నామని ఎంపీడీవోలు అంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో కొత్తగూడెం- పాల్వంచ కార్పొరేషన్స్‌ను మినహాయిస్తే జిల్లాలో జడ్పీటీసీలు 22, ఎంపీపీలు 22, ఎంపీటీసీలు 233, గ్రామ పంచాయతీలు 471, వార్డుమెంబర్లు 4,168, పోలీస్‌స్టేషన్లు 4,200లు అధికారులు గుర్తించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్, పోలింగ్ అధికారుల జాబితాలను మండలాల వారికి సిద్ధం చేసుకున్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ అధికారులను నియమించాల్సి ఉంది. పంచాయతీ ఎన్నికలు ఒకే రోజు ఓట్లు వేయడం, అదే రోజు మధ్యాహ్నం నుంచి కౌంటింగ్ ఉంటుంది. ప్రజా సంఘాల నుంచి ఒత్తిడులు వచ్చే అవకాశాలు లేకపోలేదు. అనుభవం ఉన్న పోలింగ్ అధికారులు, సిబ్బందిని వినియోగిస్తే ఎలాంటి పొరపాట్లు ఉండవు. జూలై నెలాఖరు నాటికి నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు లేకపోలేదు.

పామాయిల్ గెలల చోరీకి పాల్పడిన ట్రాక్టర్ డ్రైవర్

దమ్మపేట, జూలై 20(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ డ్రైవర్ పామాయిల్ గెలల చోరీకి పాల్పడిన ఘటన ఆదివారం దమ్మపేటలో జరిగింది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం..గుత్తవారిగూడెం గ్రామానికి చెందిన ఓ పామాయిల్ రైతు పామాయిల్ గెలలను నరికించి ట్రాక్టర్‌లో వేసి అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీకి పంపిచాడు. డ్రైవర్ మార్గమధ్యలో దమ్మపేట గాంధీబొమ్మ సెంటర్ సమీపంలో ఖాళీ ప్రదేశంలో గెలల ట్రాక్టర్‌ను తీసుకువెళ్లాడు. ఇదే క్రమంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తులు ప్రధాన రహదారిపై అటుగా వెళుతుండగా తమ గ్రామానికి చెందిన పామాయిల్ ట్రాక్టర్ ఫ్యాక్టరీకి వెళ్లకుండా ఒక సందులోకి వెళ్లడంతో అనుమానంతో వెంబడించారు. ట్రాక్టర్ డ్రైవర్ హడావుడిగా ట్రాక్టర్ ఆపి కొన్ని గెలలు కింద పడవేశాడు. ఇది గమనించిన గ్రామస్థులు ట్రాక్టర్‌ను అక్కడే ఆపి వేసి రైతు చలమాల రాముకు సమాచారం ఇచ్చారు. వెంటనే రైతు సంఘటనా స్థలానికి చేరుకొని డ్రైవర్‌ను నిలదీయగా తానే ఒక బెల్ట్‌షాపు అమ్మే వ్యక్తికి అమ్ముకున్నట్లు తెలిపాడు. దీంతో పామాయిల్ గెలలు కొనుగోలు చేసిన వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయనున్న ట్లు తెలిపినట్లు స్థానిక రైతులు తెలిపారు. ఈవిషయంపై దమ్మపేట ఎస్ఐ వివరణ కోర గా తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు.. రోజుకో మలుపు!



కొత్తగూడెం ఎడ్యుకేషన్ జూలై20 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా చేపట్టిన డిప్యూటేషన్ల కోసం ప్రజాప్రతినిధులు, అధికారులతో విద్యాశాఖపై ఒత్తిడులు తీసుకువస్తున్నారు. పైరవీలు చాలవని కొత్తగా రోగాల పేరుతో దొంగ సర్టిఫికెట్స్ విద్యాశాఖ దృష్టికి తీసుకువస్తున్నారు. మాకు ఫలానా రోగం ఉందని, డాక్టర్ ఎక్కువ ప్రయాణం, నడవడం మంచిది కాదని చెబుతూ ఫేక్ మెడికల్ సర్టిఫికెట్స్ అందజేస్తు న్నారు. జబ్బులు ఉన్నాయంటే మెడికల్ లీవ్‌లు పెట్టాలి కదా.. కాని అంతకు ముందు ఎలాంటి మెడికల్ లీవ్‌లు పెట్టని కొందరు ఉపాధ్యాయులు డిప్యూటేషన్లు రాగానే కొత్తరోగాలతో మెడికల్ సర్టిఫికెట్స్ ప్రత్యక్షమయ్యాయి. పిల్లల చదువుల కంటే ఉపాధ్యాయుల సుఖమే ముఖ్య మా అని కొందరు తల్లిదండ్రులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది లా ఉండగా వేసవి సెలవులకు ముందు పిల్లలు లేక మూత పడిన పాఠశాలల్లో కొన్ని రోజులు కొత్త అడ్మిషన్ల కోసం పాటుపడుతున్నారు. బడిబాటలో చేరని విద్యార్థు లు జూలై నెలల్లో పాఠశాలల్లో విద్యార్థులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలు లేని పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు మరో చోటకి బదిలీ చేస్తారనే ఉద్దేశ్యంతో న్యూఎన్‌రోల్‌మెంట్ చేయడం విశేషం.

యవకుడిపై పోక్సో కేసు నమోదు

ఖమ్మం క్రైమ్, జూలై 20(ఆంధ్రజ్యోతి): ప్రేమపేరుతో బాలికను లోబర్చుకున్న యువకుడిపై ఖమ్మం టూటౌన్ పోలీస్‌స్టేషన్ నందు ఆదివారం కేసు నమోదు అయ్యింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వియం బంజర గ్రామానికి చెందిన తేజ ఈశ్వర్ అనే 22ఏళ్ల యువకుడు కొంతకాలంగా ఖమ్మంలో ఉంటూ కార్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. హైదరాబాద్‌లో చదువుచున్న తన స్వగ్రామం సమీప మండలానికి చెందిన 17ఏళ్ల యువతిని గత కొంతకాలంగా ప్రేమ పేరుతో మోసంచేసి లోబర్చుకున్నాడు. దీంతో బాలిక తల్లి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



రిటైర్డు ఉద్యోగుల బకాయిలను విడుదల చేయాలి

ఖమ్మంచర్చికాంపౌండ్,జూలై20(ఆంధ్రజ్యోతి):ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్యాణం కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రిటైర్డు ఉద్యోగుల ఆర్థిక బకాయిలను 16నెలల నుంచి విడుదల చేయకపోవడంతో అనేకమంది రిటైర్డు ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బకాయిలను విడుదల చేయకపోతే ఆగస్టులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మేదర మట్ల సుబ్బయ్య, జిల్ల అసోసియేట్ అధ్యక్షుడ చెంచురెడ్డి, డీకేశర్మ, బి.ఉపేందర్‌రావు, తాళ్లూరి వేణు, దుర్గాదేవి, సాంబశివరావు, రఘుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఆషాఢ బోనాలు

కామేపల్లి,జూలై20(ఆంధ్రజ్యోతి): కామేపల్లి మండల పరిధిలోని టేకులతండ, బండిపాడు గ్రామాల్లో ఆషాడ బోనాలు ఘనంగా గ్రామస్థులు నిర్వహించారు. ఆషాడ చివరి ఆదివారం కావడంతో మహిళలు బోనాలతో గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. గిరిజన సంప్రదాయం పద్ధతిలో మహిళలు నృత్యాలు చేశారు.అమ్మవారికి లకావత్ సురేస్ పట్టు వస్త్రాలు సమర్పించారు.




టేకులతండలో బోనాలతో మహిళలు, బండిపాడు బోనాలతో మహిళలు

కేఎంసీలో నేటి ప్రజావాణి రద్దు

ఖమ్మంకార్పొరేషన్, జూలై20(ఆంధ్ర జ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సోమవారం బోనాల వేడుకల సందర్భంగా రద్దు చేసినట్లు కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.ప్రజలు ఏదైనా సమస్యలుంటే బుడ్డీ యాప్‌లో లేదా ఆన్‌లైన్, ఫోన్‌లో ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వాటిని నమోదు చేసి పరిష్కారం చేస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దశలవారీగా పోరాటం

యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా

ఖమ్మంఖానాపురంహవేలి,జూలై20(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి దశలవారీగా పోరాటానికి సిద్ధమవుతుందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని అన్నారు. యూఎస్పీసీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాడడానికి అన్నిసంఘాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆదివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. 23,24 తేదీల్లో మండల కేంద్రాలలో అధికారులకు వినతిపత్రం, ఆగస్టు1న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా, ఆగస్టు 23న ఛలో హైదరాబాదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని నివారించాలి

తిరుమలాయపాలెం, జూలై20(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో వివిధ రకాల వ్యాధులుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే దోపిడికి పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం డెంగీ, మలేరియా,టైఫాయిడ్, విష జ్వరాలువచ్చే అవకాశం ఉందని, వాటిని నివారించేందుకు వైద్య సిబ్బంది ముందస్తుచర్యలు చేపట్టాలన్నారు. తిరుమలాయపాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులన భర్తీ చేయాలన్నారు.ఈసమావేశంలో సంఘం నాయకులు ప్రతాపనేని శోభారాణి, గోకినపల్లి సరోజిని, ముత్తమ్మ, పూలమ్మ, లలిత, వసుమతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుంది

- తల్లి,దండ్రులే నిజమైన హీరోలు
- జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్
- అర్బన్ పార్కులో తలసీమియా బాధిత పిల్లలతో వనమహోత్సవం



తలసీమియా బాధిత చిన్నారులతో మొక్కలు నాటుతున్న సిద్ధార్థ విక్రమ్‌సింగ్

ఖమ్మంసంక్షేమవిభాగం, జూలై20(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరిలో ఏదోఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, మీలో మీరే పోటీ పడాలి తప్ప బయట వాళ్లతో పోల్చుకోని కృంగి పోవద్దని జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్ తలసీమియా బాధిత చిన్నారులకు ధైర్యం చెప్పారు. ఇందుకోసం జిల్లాఅటవీశాఖ ఎప్పుడు అండగా ఉంటుదని చెప్పారు. ఆదివారం తలసీమియా చిన్నారులతో ఖమ్మం అర్బన్ పార్కులో ప్రత్యేక వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులతో పాటుగా డీఎఫ్వో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలకు పుస్తకాలు, నోట్ బుక్స్, జూట్ బ్యాగులు, ఇతర సౌకర్యాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్వో మాట్లాడుతూ తన బాల్యాన్ని గుర్తు చేశారు. చిన్నతనంలో తనకు హిమోగ్లోబిన్ తక్కువగా ఉందని వైద్యులు చెప్పటంతో తల్లి,దండ్రులు నెయ్యిపదార్థాలు ఎక్కువగా పెట్టారని దీంతో తనకు ఊబకాయం ఎక్కువగా ఉండేదన్నారు. విద్యాభ్యాసానికి ఎంతో ఇబ్బందిగా మారిందని, పదోతరగతి పరీక్షలు కష్టంగా రాశానని, తర్వాత కృషి పట్టుదలతో సివిల్స్ రాసి ఐఎఫ్ఎస్ అధికారి హోదా పొందానన్నారు. శరీరానికే అనారోగ్యం ఉంటుందని, కృషి పట్టుదలకు కాదన్నారు. శారీరకంగా సరిగా లేని వారు కూడా జాతీయ స్థాయిలో ఎన్నో క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. ప్రతి చిన్నారి తన తల్లి,దండ్రులనే హీరోలుగా గుర్తించాలని వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వెలుగుమట్ల అర్బన్ పార్కులో పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు.ఎఫ్ఆర్వో నాగేశ్వరరావు మాట్లాడుతూ తలసీమియా బాధితుల కోసం గతంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, అవకాశం ఉన్న మేరకు అటవీశాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. పర్యావరణ అవార్డుగ్రహీత పాకాలపాటి అరుణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ద్వారా పర్యావరణహాని, భవిష్యత్‌లో సంబవించే దుష్పరిణామాలు వివరించారు. ఈకార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వీ పావని, వీ ఉదయ్‌కుమార్, పీ.రవిచందర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌లు రమేశ్, శృజన్‌కుమార్, ఉపేందర్, బీట్ ఆఫీసర్ జ్యోతి, వెంకటరమణ, కాజాబీ, సిబ్బంది జక్కుల నర్సింహారావు,అంకిరెడ్డి ఉపేందర్, మట్టా నరేశ్, సోమగాని వెంకటేశ్వర్లు, గోపి, భూపతి, మరియమ్మ పాల్గొన్నారు.

గుర్వాయిగూడెం మాజీ సర్పంచ్ కన్నుమూత



కూసుమంచి, జూలై 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుర్వాయిగూడెం గ్రామ మాజీసర్పంచి సారబుడ్ల నారాయణరెడ్డి (84)ఆదివారం కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 1971లో ఉమ్మడి కూసుమంచి గ్రామపంచాయతీ వార్డుసభ్యుడిగా, అనంతరం 1981 నుంచి 15 సంవత్సరాల పాటు గ్రామసర్పంచ్‌గా కొనసాగారు. గ్రామాభివృద్ధికి తోడ్పడ్డారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. నారాయణరెడ్డి మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

'హలో బీసీ చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

ఖమ్మంచర్చికాంపౌండ్,జూలై20(ఆంధ్రజ్యోతి): ఈనెల 23,24 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద జరిగే హలో బీసీ చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ కోరారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలలో జనాభాలో కులగణన చేపట్టాలని తదితర డిమాండ్లతో జరిగే ఈధర్నా కార్యక్రమానికి అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహిళ అధ్యక్షురాలు నలమాస సుగుణ ఖమ్మం నగర అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలి

పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండబాల కరుణాకర్



ఖమ్మంరూరల్, జూలై20 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండబాల కరుణాకర్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేటలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఆదివారం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపాలిటీలకు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా మాజీ టీడీపీ అధ్యక్షుడు సానబోయిన శ్రీనివాస్‌గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. రూరల్ మండల అధ్యక్షుడిగా పోన్నేకల్లు గ్రామానికి చెందిన కొప్పుల నాగేశ్వరరావు, గోళ్ళపాడు గ్రామానికి చెందిన అడ్లూరి సుందర్ రాంరెడ్డిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఏదులాపురం మునిసిపాలిటీ అధ్యక్షుడిగా పలసం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడిగా సానబోయిన గోపీ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలఅధ్యక్షులు కోటేశ్వరరావు, లహరిన్, హనుమంతరావు, నర్సయ్య, ఉపేందర్, సురేష్, సైదులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మంచర్చికాంపౌండ్,జూలై20(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర నూర్‌బాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా షేక్ సలీం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ లతీఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం ఖమ్మంనగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బడేసాహెబ్ మాట్లాడుతూజిల్లాలోసంఘంబలోపేతానికి నూతన కమిటీ పాటుపడాలని కోరారు. సంఘం అభివృద్ధికి తమవంతు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లాసాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మీరా, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్‌పాషా, జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ మీరాసాహెబ్, మహ్మద్ అబ్దుల్‌కలాం, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు ప్రాధాన్యమివ్వాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, జూలై20 (ఆంధ్రజ్యోతి): ప్రాధాన్యత పోస్టుల్లో మున్నూరు కాపులను నియమించాలని మున్నూరుకాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ అన్నారు. ఆదివారం మున్నూరుకాపు ఉద్యోగుల విశ్రాంత సంఘం సమావేశంలో మాట్లాడారు. పోలీసు, రెవెన్యూ తదితర ప్రాధాన్యతగల ఉద్యోగాలలో మున్నూరు కాపులకు సరైన పోస్టింగ్‌లు ఇవ్వడంలేదన్నారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు నాగరాజు, సోమయ్య, శ్యాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణ

30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

కూసుమంచి, జూలై 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని మునిగేపల్లి గ్రామంలో సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి సమక్షంలో, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, రామాశ్రీను ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈసందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మునిగేపల్లి గ్రామంలోనూ 20 ఇందిరమ్మ ఇళ్లు, రూ.40లక్షలతో అంతర్గత రహదారులు, తల్లంపాడునుంచి మునిగేపల్లి, రాజేశ్వరపురం మీదుగా బోదులబండ వరకు డబుల్‌రోడ్డు, రూ.10లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవనం, రేషన్‌కార్డులు, వ్యవసాయ రుణాల మాఫీ వంటివి పెద్దఎత్తున మంజూరయ్యయని తెలిపారు. రానున్న కాలంలోనూ గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు రామ వీరభద్రం, రామ నాగేశ్వరరావు,మాజీసర్పంచి మోహన్, అప్పగాని రామ్మూర్తి, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు కప్పుతున్న దయాకర్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నేలకొండపల్లి, జూలై20(ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది. దాదాపు 40మంది లబ్ధిదారులకు దయాకర్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రధానంగా పేదలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, వేగినాటి లక్ష్మీనర్సయ్య, బొడ్డు బొందయ్య, ఆరెకట్ల గురవయ్య, చిట్టూరి అచ్చయ్య, వెన్నపూసల సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, కుక్కల హనుమంతరావు, నంబూరి రామారావు, యడవల్లి సైదులు, బొల్లినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా: కందాళ

తిరుమలాయపాలెం,జూలై20(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండి పని చేస్తానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. రాజారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. తుదిశ్వాస వరకు ప్రజలకోసం పనిచేస్తానని, ఈప్రాంత ప్రజలకు ఏకష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీల కతీతంగా సంక్షేమపథకాలు అందాయని, నేడు అందడం లేదన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. జూపెడలో ఇటీవల మృతి చెందిన మట్టె ఈదయ్య కుటుంబాన్ని పరార్శించారు. బచ్చోడులో బీఆర్ఎస్ నేత జక్కుల యాదగిరిని పరామర్శించారు ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వీరన్న, బోడ మంచా నాయక్, దేవేందర్‌రెడ్డి, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, క్రాంతికుమార్, బానోతు రవి, మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు, ఆలస్యం నాగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, నిమ్మల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బచ్చోడులో బీఆర్ఎస్‌నేత యాదగిరిని పరామర్శిస్తున్న కందాళ

ప్రజాకళలను ఆదరించాలి

ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానంద్

ఖమ్మంరూరల్,జూలై20(ఆంధ్రజ్యోతి): ప్రజాకళలను ఆదరించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో ప్రజానాట్యమండలి రూరల్‌మండల మహసభ ఆదివారం నిర్వహించారు. నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కళారూపాలు, పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజానాట్యమండలి విశేష కృషి చేస్తుందన్నారు.కళలను ప్రజలు, ప్రభుత్వం ఆదరించకపోవడంతో కళాకారుల జీవితం దుర్భరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషితమైన సమాజాన్ని ఆట, పాటలద్వారా మెరుగుపరిచేది కళాకారులే అన్నారు. అనంతరం 17 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం రూరల్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గుదిమళ్ల గ్రామానికి చెందిన శానం వీరబాబు, తెల్దారుపల్లికి చెందిన దానోజు పాపాచారిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, రచయిత లెనిన్ శ్రీనివాస్, కళాకారుడు లక్ష్మణ్, నాయకులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




శానం వీరబాబు, దానోజు పాపాచారి, మాట్లాడుతున్న పాపాచారి

సత్తుపల్లిలో గంజాయి పట్టివేత

ముగ్గురు అరెస్ట్.. ఇద్దరు పరార్

సత్తుపల్లిరూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): నలుగురు వ్యక్తులకు గంజాయి ప్యాకెట్లను విక్రయిస్తున్న వ్యక్తితోపాటు ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పరారయ్యారు. ఈ సంఘటనలో వారి వద్ద నుంచి 632గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్స్, రూ.1000నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణ సీఐ శ్రీహరి ఆదివారం తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి..మండలంలోని రేజర్లకు చెందిన జుంజునూరి సింహాద్రీ అలియాస్ సందీప్ జల్సాలకు అలవాటు పడి గంజాయిని యువతకు 100గ్రాముల చొప్పున ప్యాకెట్లలో కూర్చి రూ.1000కి విక్రయిస్తుంటాడు. ఇటీవల ఓరిస్సా రాష్ట్రంలోని పూసుపులంక గ్రామం నుంచి తీసుకొచ్చిన గంజాయి ప్యాకెట్లను ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం సమయంలో స్థానిక వెంగళరావు నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్ సమీపంలో నలుగురు వ్యక్తులకు విక్రయిస్తున్నాడు. మండలంలోని కిష్టారంకు చెందిన ఇద్దరు మైనర్లకు గంజాయి ప్యాకెట్లు ఇవ్వగా మరో ఇద్దరు విక్రయిస్తున్న సమయంలో ప్యాట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ అశోక్‌కుమార్ సంఘటనాస్థలానికి వెళ్లేసరికి విక్రేత సింహాద్రీ, ఇద్దరు మైనర్లకు పట్టుబడగా మరో ఇద్దరు పరారయ్యారు. వీరి వద్ద నుంచి పై తెలిపినవి స్వాధీనం చేసుకున్నారు. విక్రేత సింహాద్రిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.

'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి: టీడీపీ

ఏన్కూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు ఐక్యంగా ఉండి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా పార్టీఅధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం తెలిపారు. ఆదివారం స్థానిక కమ్మవారి కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉందని తెలిపారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రాష్ట్రకమిటీ నిర్ణయమే శిరోధార్యమన్నారు. తెలంగాణలో కూడా కూటమి అధికారంలోకి వస్తుందని, తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు తరుచు ఈరాష్ట్రంలో పర్యటించి పార్టీ ఎదుగుదలకు దోహదపడాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి చలపతిరావు,జిల్లాపార్టీ నాయకులు అప్పారావు, ఆరెం రామయ్య, కోపెల రామారావు, మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు జాస్తిజనార్ధన్, మాజీ మండల అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

24న తిరునక్షత్ర వేడుకలు

ఏన్కూరు,జూలై 20(ఆంధ్రజ్యోతి): నాచారం శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 24న గురువారం లక్ష్మితాయారు(పద్మావతి వారి) 23వ తిరునక్షత్ర వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఈవో ఎస్.శేషయ్య తెలిపారు. ఉదయం 5గంటలకు మేలుకొలుపు, సుప్రభాతసేవ కార్యక్రమంతో ప్రారంభమవుతుంది.10గంటలకు 108కలశములతో అభిషేకం, అనంతరం అమ్మవారికి నూతన వస్త్ర సమర్పణ, అలంకరణ, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగం నిర్వహిస్తామని తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 44 కేసుల నమోదు



స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఖమ్మంక్రైమ్,జూలై20(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారంరాత్రి డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 44కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం. సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 6కార్లు, 2ఆటోలు, 36 ద్విచక్ర వాహనాదారులు మద్యంతాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రెండునెంబరు ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు, రెండు సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రవి, రాము, సాగర్, అమీర్ అలీ, వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

75 గ్రాముల గంజాయి స్వాధీనం

ఖమ్మంక్రైమ్,జూలై 20(ఆంధ్రజ్యోతి): నలుగురి వద్ద నుంచి 75 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఖానాపురంహవేలి పోలీసులు తెలిపారు. దంసలాపురం కాలనీ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు మైనర్లతో పాటు ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించారు. దీంతో వారిని విచారించి తనిఖీ చేశారు. 75గ్రాముల గంజాయి పట్టుబడింది. దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు..

చింతకాని,జూలై 20(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామ సమీపంలో శనివారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో తూటికుంట్ల గ్రామానికి చెందిన కంచర్ల వెంకటేశ్వర్లు, లచ్చగూడెంగ్రామానికి చెందిన నిమ్మని నర్మదకు గాయాలైనవి. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాధితుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగుల్‌మీరా కేసు నమోదు చేశారు.

సాగునీరు అందించి పంటలను కాపాడండి

కల్లూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి) వర్షాలు పడుతున్నాయని గోదావరి జలాలను సరఫరాను నిలిపివేయటంతో కల్లూరు డివిజన్‌లో పలు గ్రామాల్లో వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సాగునీటి విడుదల చేసి పంటలను కాపాడలని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారయణ రెడ్డి అధికారులను కోరారు. ఆదివారం మండలంలోని చెన్నూరు గ్రామంలో జరిగిన సీపీఎం కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కల్లూరు డివిజన్‌లో పలు గ్రామాల్లో అసలు వర్షాలు పడలేదని ఈ సమయంలో గోదావరి జలాల రాకతో పంటల కాపాడుకోవచ్చునని రైతులు ఆశ పడ్డారన్నారు. ఆకస్మాత్తుగా సాగునీరు నిలిపివేయడంతో రైతులు నిరాశ పడ్డారని చెప్పారు. వెంటనే సాగర్ నీరు విడుదల చేసి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలమైన చోట పోటి చేస్తుందని కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండలని పిలుపు నిచ్చారు. సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, రామనాథం, నాయకులు కంచపోగు జమలయ్య, ముంత మాధవరావు పాల్గొన్నారు.

'ఎంపీటీసీ'లకు బీజేపీ కన్వీనర్లు

సత్తుపల్లిరూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మండలంలోని 13ఎంపీటీసీ స్థానాలకు గానూ కన్వీనర్లను ఏర్పాటు చేసినట్లు బీజేపీ జిల్లా కార్యదర్శులు సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు తెలిపారు. ఆదివారం ఎన్టీఆర్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంకత ముందు పట్టణంలోని 17వ వార్డులో తెనాలి అశోక్ ఇంటివద్ద చాయ్‌పే చర్చ నిర్వహించారు. సాలి శివకృష్ణ, లక్ష్మీనారాయణ, బాణోత్ విజయ్, వీరంరాజు, మట్టా ప్రసాద్, జొన్నలగడ్డ నరేష్, రహ్మతుల్లా, సుబానీ, నరసరావు, శ్రీనివాస్, శేషగిరిరావు, విజయ్, జగదీష్, సాయిచంద్ పాల్గొన్నారు.

క్రీడా కోటాలో బాల్ బ్యాడ్మింటన్‌ను చేర్చాలని మంత్రికి వినతి

బోనకల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడగా పేరున్న బాల్ బ్యాడ్మింటన్‌ను క్రీడా కోటాలో చేర్చి విద్య, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లను కల్పించాలని శనివారం రాత్రి హైదరాబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కోచ్ అమరేసి లింగయ్య, బోనకల్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అజ్గర్‌లు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని మంత్రి భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు.



విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే

ఏన్కూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఏన్కూరు మండలం తిమ్మరావుపేట ఓం ఆదిత్య గాయత్రి విద్యాలయంలో ఆదివారం విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్రపై ఎడ్యుచాట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. విద్యార్థులను సన్మార్గంలో ప్రయాణించే విధంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. సరయు ఎడ్యుప్రో, హైదరాబాదు కోచింగ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకట్‌సతీష్, సామాజికవేత్త పి.ప్రకాష్, ప్రిన్సిపాల్ దాసరి రమేష్, కరస్పాండెంట్ అంతోటి రామకృష్ణ, విద్యావేత్త డేవిడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడా కోటాలో బాల్ బ్యాడ్మింటన్‌ను చేర్చాలని మంత్రికి వినతి



మంత్రి పొంగులేటికి వినతిపత్రం ఇస్తున్న క్రీడకారుడు అజ్గర్

బోనకల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడగా పేరున్న బాల్ బ్యాడ్మింటన్‌ను క్రీడా కోటాలో చేర్చి విద్య, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లను కల్పించాలని శనివారం రాత్రి హైదరాబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కోచ్ అమరేసి లింగయ్య, బోనకల్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అజ్గర్‌లు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని మంత్రి భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు.

'ఎంపీటీసీ'లకు బీజేపీ కన్వీనర్లు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు సుదర్శన్ మిశ్రా

సత్తుపల్లిరూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మండలంలోని 13ఎంపీటీసీ స్థానాలకు గానూ కన్వీనర్లను ఏర్పాటు చేసినట్లు బీజేపీ జిల్లా కార్యదర్శులు సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు తెలిపారు. ఆదివారం ఎన్టీఆర్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంకతముందు పట్టణంలోని 17వ వార్డులో తెనాలి అశోక్ ఇంటివద్ద చాయ్‌పే చర్చ నిర్వహించారు. సాలి శివకృష్ణ, లక్ష్మీనారాయణ, బాణోత్ విజయ్, వీరంరాజు, మట్టా ప్రసాద్, జొన్నలగడ్డ నరేష్, రహ్మతుల్లా, సుబానీ, నరసరావు, శ్రీనివాస్, శేషగిరిరావు, విజయ్, జగదీష్, సాయిచంద్ పాల్గొన్నారు.

దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

» జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్

కారేపల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అటవీ భూములు ఆక్రమణ, అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేదిలేదని, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్ ఆదివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఖమ్మం డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్ళగూడెంసెక్షన్, ఊట్కూర్ నార్త్ బీట్, చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్రభుత్వం మొక్కలు నాటిందన్నారు. మండల పరిధిలోని ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు ఈనెల 16న వేలాది మొక్కలను ధ్వంసం చేయడంతో రూ.45లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందన్నారు. అదే సమయంలో కొందరు వ్యక్తులు సిబ్బందిపై దాడి చేశారన్నారు. ఈ సంఘటనలో నిందితులైన 16మందిపై కేసులు పెట్టినట్లు జిల్లా అధికారి తెలిపారు.

బండి లక్ష్మణ్ మృతికి నాయకుల సంతాపం

బోనకల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన టింబర్ డిపో నిర్వాహకుడు బండి లక్ష్మణ్ గుండెపోటుతో మృతి చెందాడు. మృతదేహాన్ని ఆదివారం టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, శ్రీనివాస సామిల్ యజమాని నిమ్మల రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేబ్రోలు వెంకటేశ్వర్లు, తాళ్లూరి రవి, బోనోతు శ్రీను, వై. హేమూన్, సత్యనారాయణ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పలు కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల ఆర్థికసాయం



మాచర్ల కృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కల్లూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మునిసిపాలిటీ పరిధిలో గల పలు కుటుంబాలకు ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు తమ వంతుగా రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల కప్పలబంధం రోడ్డు వైపునకు చెందిన మాచర్ల కృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఆర్థిక చేయూత నిచ్చేలా తమ వంతుగా బీఆర్ఎస్ నాయకులు యస్‌కె.కమ్లి దేవరపల్లి భాస్కరావులు రూ. 8 వేలు నగదును అందజేశారు. ఇంకాను అనారోగ్యంతో బాధపడుతున్న చేపల సీతా భర్త నాగరాజుకు మరో 4 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాలకు చెందిన వారు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా చేయూత నిచ్చిన దాతల్లో బిఆర్ఎస్ నాయకులు కట్టా అజయ్‌కుమార్, పాలెపు రామారావు, బోబోలు లక్ష్మణరావు, సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్, మేకల కృష్ణ, పెడకంటి రామకృష్ణ, రవూఫ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా బోనాల సంబురాలు

సత్తుపల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంగళరావు నగర్‌లో పునఃప్రతిష్ఠించుకోనున్న ముత్యాలమ్మతల్లి అమ్మవారికి ఆదివారం భక్తులు బోనాలు సమర్పించారు. వేకువజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు కొనసాగాయి. స్థానిక మహిళలు బోనాలకు ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు.

వైరా, జూలై 20 (ఆంధ్రజ్యోతి): వైరాలోని ట్యాక్సీ స్టాండ్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల సంబరాలు జరుపుకున్నారు. వైరాలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం ఏన్కూరు మండలంలోని గార్లొడ్డు లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి చేరుకుని అక్కడ మొక్కులు తీర్చుకున్నారు.

ఏన్కూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూతక్కలింగన్నపేట గ్రామంలో ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు యల్లంకి లక్ష్మీనరసయ్య, ఇల్లూరి ఆదినారాయణ, పాశం శ్రీనివాసరావు, లక్ష్మిశెట్టి నాగయ్య, సింహాచలం, బీరెల్లి కృష్ణార్జున, జుజ్జూరి వెంకటేశ్వర్లు, మహిలలు, చిన్నారులు పాల్గొన్నారు.

మధిర రూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం వంగవీడు గ్రామంలో ఆదివారం గంగాలమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు గంగాలమ్మతల్లికి పూజలు చేసి పాలపొంగళ్లు, బోనాలు చెల్లించారు.

బోనకల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): బోనకల్‌లో ఆదివారం బోనాలను వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా నవదుర్గాలయం వద్దకు వచ్చి బోనాలను సమర్పించారు.

కల్లూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎన్నెస్పీ క్రాస్ రోడ్డు వద్ద కొలువైన శ్రీశ్రీమారెమ్మ అమ్మవారికి ఆదివారం మహిళలు ఘనంగా ఆషాడ మాస బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు, మరియమ్మలతో పాటుగా మెదక్ ఎక్సైజ్ సిఐ మేచర్ల రాధ, ఏఎంసి చైర్మన్ బాగం నీరజదేవి పలువురు భక్తులు పాల్గొన్నారు.



కల్లూరులో బోనమెత్తిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



వైరాలో బోనాల సంబరాల్లో ట్యాక్సీ ఓనర్లు, డ్రైవర్లు



ఏన్కూరులో ఊరేగింపుగా బయలుదేరిన మహిళలు



మధిరలో బోనమెత్తిన మహిళలు



బోనకల్‌లో ఊరేగింపుగా వస్తున్న మహిళలు



ఎన్నెస్పీ క్రాస్ రోడ్ వద్ద బోనాలతో మహిళల ప్రదర్శన



వెంగళరావు నగర్‌లో బోనాల వేడుకలలో మహిళలు



బోనాల సందర్భంగా శివసత్తుల విన్యాసాలు

నేడు బోనకల్‌లో డిప్యూటీ సీఎం పర్యటన

బోనకల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): బోనకల్ మండలంలో సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. మండలంలోని చిరునోముల గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల కింద మంజూరైన రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని, 3 గంటలకు ఎస్ఆర్ కళ్యాణ మండపంలో రేషన్ కార్డుల పంపిణీ, రావినూతలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు..

చింతకాని, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామ సమీపంలో శనివారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో తూటికుంట్ల గ్రామానికి చెందిన కంచర్ల వెంకటేశ్వర్లు, లచ్చగూడెం గ్రామానికి చెందిన నిమ్మని నర్మదకు గాయాలైనవి. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాధితుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగుల్‌మీరా తెలిపారు.

నేడు వైరాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

వైరా, జూలై 20 (ఆంధ్రజ్యోతి): వైరాలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ పి.సుందర్‌కుమార్ తెలిపారు. చెరువుబజార్, పిషరీస్ కాలనీ, రింగ్‌రోడ్డు, మసీదు రోడ్డు, ఎస్‌వీఎస్ గార్డెన్, సత్రంబజార్, వాసవీ థియేటర్, గాంధీచౌక్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని సూచించారు.

లయన్స్ క్లబ్‌కు ఉత్తమ అవార్డులు

తల్లాడ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): 2024-25లో విస్తృతసేవా కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను తల్లాడ లయన్స్ క్లబ్‌కు 9 ఉత్తమ సేవా అవార్డులు దక్కాయి. ఆదివారం నల్గొండలో జరిగిన లయన్స్ క్లబ్ అవార్డు ప్రదానోత్సవంలో తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులుకు ప్రభాకర్ రెడ్డి అవార్డులు ప్రదానం చేశారు. యువతకు ఉపాధి, మధుమేహ వ్యాధి నివారణ, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వైపరిత్యాల బాధిత కుటుంబాలకు సహాయం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బెల్లంకొండ ఆంజనేయులు, కటికి వెంకటేశ్వర్లులకు అవార్డులు వరించాయి. సేవా కార్యక్రమాల నిర్వాహణకు సహకరించిన దారా శ్రీనివాసరావు,కర్నాటి లక్ష్మారెడ్డి, జవ్వాజి నగేష్, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డిలకు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



ఉత్తమక్లబ్ అవార్డు స్వీకరిస్తున్న ఆంజనేయులు

సాగునీరు అందించి పంటలను కాపాడండి

» సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం

కల్లూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి) వర్షాలు పడుతున్నాయని గోదావరి జలాలను సరఫరాను నిలిపివేయటంతో కల్లూరు డివిజన్‌లో పలు గ్రామాల్లో వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సాగునీటి విడుదల చేసి పంటలను కాపాడలని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారయణ రెడ్డి అధికారులను కోరారు. ఆదివారం మండలంలోని చెన్నూరు గ్రామంలో జరిగిన సీపీఎం కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కల్లూరు డివిజన్‌లో పలు గ్రామాల్లో అసలు వర్షాలు పడలేదని ఈ సమయంలో గోదావరి జలాల రాకతో పంటలు కాపాడుకోవచ్చునని రైతులు ఆశ పడ్డారన్నారు. ఆకస్మాత్తుగా సాగునీరు నిలిపివేయడంతో రైతులు నిరాశపడ్డరాని చెప్పారు. వెంటనే సాగర్ నీరు విడుదల చేసి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలమైన చోట పోటి చేస్తుందని కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండలని పిలుపు నిచ్చారు. సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, గ్రామ కమిటి కార్యదర్శి రామనాథం, నాయకులు కంచ పోగు జమలయ్య, ముంత మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా డ్రైయినేజీ పనులు



మధిరలో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర రూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మధిర పట్టణంలో ప్రణాళిక లేకుండా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను ఇష్టారాజ్యంగా చేపడుతున్నారని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ ఆరోపించారు. మధిర పట్టణంలోని టీచర్స్ కాలనీ, శివాలయం వీధి, గర్ల్స్ హైస్కూల్ రోడ్డులో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులను ఆదివారం బీఆర్ఎస్ నాయకుల బృందం పరిశీలించింది. పనులు అస్తవ్యస్తంగా చేపడుతున్నారని, నాసిరకం పైపులు వేస్తున్నారని లింగాల కమల్‌రాజ్ ఆరోపించారు. ఎక్కడపడితే అక్కడ గుంతలు తవ్వారని, రోజులతరబడి వాటిని పూడ్చకపోవడంపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి నాగేశ్వరరావు, అరిగె శ్రీను, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, వైవీ.అప్పారావు, నాగులవంచ రామారావు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి: టీడీపీ

ఏన్కూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు ఐక్యంగా ఉండి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా పార్టీఅధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం తెలిపారు. ఆదివారం స్థానిక కమ్మవారి కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. గ్రామ స్థాయిలో పార్టీ బలంగా ఉందని ఆయన తెలిపారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయమే శిరోధార్యమన్నారు. తెలంగాణలో కూడా కూటమి అధికారంలోకి వస్తుందని, తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు తరుచు ఈరాష్ట్రంలో పర్యటించి పార్టీ ఎదుగుదలు దోహదపడాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి చలపతిరావు,జిల్లాపార్టీ నాయకులు అప్పారావు, ఆరెం రామయ్య, కోపెల రామారావు, మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు జాస్తిజనార్ధన్, మాజీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, కమ్మసంఘం అధ్యక్షుడు రాధకృష్ణ, కారేపల్లి, వైరా మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, సుధాకర్‌రావు, రమేష్‌బాబు, అశోక్ పాల్గొన్నారు.

విలువలు పెంచేలా విధానాలుండాలి

» కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం బీఆర్ఎస్ నాయకుల మండిపాటు

కల్లూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై ఇటీవల అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ శ్రేణులకు హితవు చెప్పారు. ఆదివారం కల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు కట్టా అజయ్‌కుమార్, లక్కినేని రఘులు మాట్లాడారు. ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తోపాటుగా తనపై సీఎం రేవంత్‌రెడ్డి వాడతున్న పరుష పదజాల బాషాపై మాత్రమే ఖండించారని అన్నారు. ఢీల్లికి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి బనచర్ల ప్రాజెక్టుపై ఎందుకు నోరు మెదపలేదని కేటీఆర్ పశ్నించారన్నారు. ఇలా రాజకీయ నైతికతకు కట్టుబడి కేటీఆర్ ఖమ్మంలో మాట్లాడారేకాని వేరేలా స్థాయి దిగజారి మాట్లాడలేదని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అన్న విషయంను మరిచిపోయి మాజీ సీఎం కేసీఆర్‌పై పనిగా పెట్టుకోని అడ్డగోలుగా మాట్లాతున్నారని వారు విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నాటి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితోనే ఈ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాగమయి సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలపాలని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మండల బిఆర్ఎస్ నాయకులు దేవరపల్లి బాస్కరరావు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, నర్వనేని అంజయ్య, కాటంనేని వెంకటేశ్వరరావు, రావి సూర్యనారయణ, కొరకొప్పు ప్రసాద్, గొల్లమండల ప్రసాద్, సయ్యద్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అజయ్ కుమార్

సింగరేణి సహకారంతో వైద్య శిబిరం



రోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కారేపల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పోలంపల్లిలో ఆదివారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ప్రభావిత గ్రామమైన పోలంపల్లిలో సంస్థసేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాజీ సర్పంచ్ భద్రునాయక్,మల్లెల నాగేశ్వరరావు, గాక్టర్ నర్సింహారావు, స్టాఫ్ నర్సు కవిత,ఫార్మసిస్ట్ సలీం రాజ్ కుమార్ వినోద్, రాజేందర్,వినాయక్, భద్రాజీ పాల్గొన్నారు.

వైరాలో వైద్య శిబిరం విజయవంతం

వైరా, జూలై 20 (ఆంధ్రజ్యోతి): వైరాలోని బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతంగా ముగిసింది. బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు, రమణారెడ్డి, రోగులను పరీక్షించారు. ఒక నెలకు సరిపడా మందులను రూ.వందకే అందజేశారు. కళానిలయం నిర్వాహకులు బొంతు రాంబాబు, సమత, సుంకర సుధాకర్, గుడిమెట్ల రజిత, మోహన్‌రావు, మాదినేని రజిని, అనుమోలు రామారావు, అయిలూరి శ్రీనివాసరెడ్డి, చలపతిరావు, సత్యనారాయణ, రామకృష్ణ, మల్లెంపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.



వైరాలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ భారవి

సత్తుపల్లిలో గంజాయి పట్టివేత

» ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.. ఇద్దరు పరార్

సత్తుపల్లిరూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): నలుగురు వ్యక్తులకు గంజాయి ప్యాకెట్లను విక్రయిస్తున్న వ్యక్తితోపాటు ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పరారయ్యారు. ఈ సంఘటనలో వారి వద్ద నుంచి 632గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్స్, రూ.1000నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణ సీఐ శ్రీహరి ఆదివారం తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి..మండలంలోని రేజర్లకు చెందిన జుంజునూరి సింహాద్రీ అలియాస్ సందీప్ జల్సాలకు అలవాటు పడి గంజాయిని యువతకు 100గ్రాముల చొప్పున ప్యాకెట్లలో కూర్చి రూ.1000కి విక్రయిస్తుంటాడు. ఇటీవల ఓరిస్సా రాష్ట్రంలోని పూసుపులంక గ్రామం నుంచి తీసుకొచ్చిన గంజాయి ప్యాకెట్లను ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం సమయంలో స్థానిక వెంగళరావు నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్ సమీపంలో నలుగురు వ్యక్తులకు విక్రయిస్తున్నాడు. మండలంలోని కిష్టారంకు చెందిన ఇద్దరు మైనర్లకు గంజాయి ప్యాకెట్లు ఇవ్వగా మరో ఇద్దరు విక్రయిస్తున్న సమయంలో ప్యాట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ అశోక్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్లేసరికి విక్రేత సింహాద్రీ, ఇద్దరు మైనర్లకు పట్టుబడగా మరో ఇద్దరు పరారయ్యారు. వీరి వద్ద నుంచి పై తెలిపినవి స్వాధీనం చేసుకున్నారు. విక్రేత సింహాద్రిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.

24న తిరునక్షత్ర వేడుకలు

ఏన్కూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): నాచారం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 24న గురువారం లక్ష్మితాయారు (పద్మావతి వారి) 23వ తిరునక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్.శేషయ్య తెలిపారు. ఉదయం 5గంటలకు మేలుకొలుపు, సుప్రబాతసేవ కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. 10గంటలకు 108 కలశములతో అభిషేకం, అనంతరం అమ్మవారికి నూతన వస్త్ర సమర్పణ, అలంకరణ, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

పడకేసిన పారిశుధ్యం.. పట్టించుకోని అధికారులు

» ఈగలు, దోమలతో రోగాల వ్యాప్తి

ఏన్కూరు, జూలై 12 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది.. ఎక్కడబడితే అక్కడ చెత్తచెదారం, ఇళ్ల మధ్యన మురికి గుంటలు ఏర్పడి దుర్వాసన వస్తోంది. ఇది ఏన్కూరు మండలంలోని గ్రామపంచాయతీల దుస్థితి. మురికి గుంటల్లో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. డంపింగ్‌యార్డుల్లో చెత్త గుట్టలుగా పేరుకుపోయింది. అయినా పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వర్షాకాలంలో వరదలు, పారిశుధ్యం, సీజనల్ వ్యాధులపై స్థానికంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను జిల్లా అధికారులు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. అయినా అధికారులు ఆదేశాలను పట్టించుకోవడంలేదు. దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. సమయపాలన పాటించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రతి పనికి నిధుల సాకుతో పనులు చేయించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.





తూతక్కలింగన్నపేట గ్రామ పంచాయతీ రామాలయం సమీపంలో మరికిగుంటలు